# గుంటూరు వార్త

## ఫిర్యాదుల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### కార్పొరేషన్ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు

**గుంటూరు కార్పొరేషన్, మార్చి 30, ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం కార్పొరేషన్ లో చేపట్టే పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీలు రీ ఓపెన్ కాకుండా, ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దేశిత గడువులోగా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. సోమవారం నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశాల మేరకు కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ ను అదనపు కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 58 ఫిర్యాదులు అందాయని, పట్టణ ప్రణాళిక విభాగం 17, ఇంజినీరింగ్ విభాగం 22, రెవెన్యూ విభాగం 14, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి 5 ఫిర్యాదులు అందాయన్నారు. పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి అందిన అర్జీలను విభాగాల వారిగా విభజించి, సంబంధిత విభాగాది పతులకి పంపి సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఒహెచ్ డాక్టర్ శాంతికళ, యస్.ఈ జి. వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## పిజిఆర్ఎస్‌కు 410 అర్జీలు

**గుంటూరు మార్చి 30,ప్రభాతవార్త ప్రతినిధి :** గుంటూరు జిల్లాలో పి.జి.ఆర్.ఎస్ కు మొత్తం 410 అర్జీలు అందాయి. ఇందులో జిల్లా కలెక్టర్ పి.జి.ఆర్.ఎస్ కు 178, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ పి.జి.ఆర్.ఎస్ కు 142 అర్జీలు, గుంటూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో 4, తెనాలి రెవిన్యూ డివిజన్ పరిధిలో 12, గుంటూరు నగర పాలక సంస్థకు 58 ఇతర మున్సిపాలిటీల్లో 11 అర్జీలు అందాయి. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులు పింఛన్లు, రేషన్ కార్డులు, గృహాలు మంజూరు చేయాలని, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ అర్జీలను సమర్పించారు. వేసవి తాపంపై కలెక్టర్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు వేసవి తాపంపై గుంటూరు జిల్లా కలెక్టర్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ చెప్పారు. వేసవి తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ గంగ రాజు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సమాజానికి మార్గదర్శులుగా నిలవడం శుభసూచకం

### గుంటూరు జేసీ అశుతోష్ శ్రీవాస్తవ

**గుంటూరు మార్చి 30,ప్రభాతవార్త ప్రతినిధి :** పి4, మార్గదర్శి బంగారు కుటుంబం కార్యక్రమం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక సమావేశాన్ని సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్ అహ్మద్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పాల్గొన్నారు. పి4 కార్యక్రమం కింద గుంటూరు జిల్లాలో మార్గదర్శులుగా పలువురు ముందుకు వచ్చి అనేక సహాయక కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా విశిష్ట మార్గదర్శిగా చక్కా దుర్గ దిశగా పది ముఖ్యమైన విషయాలు తీసుకోవడం జరిగిందన్నారు. అందులో పేదరిక నిర్మూలన మొట్ట మొదటిదన్నారు. వచ్చే ఏడాది కాలంలో మంచి ఫలితాలు సాధనకు కృషి చేస్తామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజక వర్గంలో 24 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయన్నారు. గుంటూరు జిల్లా జేసీ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా పి4 కార్యక్రమం తీసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి మానసపుత్రికగా అవతరించిందని చెప్పారు. మార్గదర్శులు




వెంకట సుబ్బారావు, మార్గదర్శులుగా పొన్నగంటి సువచల శశికిరణ్, కళ్యాణ్ ముప్పినేని, పాములపాటి వెంకట శేషయ్య, దళిత బహుజన వనరుల కేంద్రం, ఉదయ్ ఆసుపత్రి, కిమ్స్ శిఖర ఆసుపత్రి, సమిష్ఠ ఆసుపత్రి, డా. షేక్ యాకూబ్ నేషనల్ హాస్పిటల్ తదితరులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ 2047 సంవత్సరానికి పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి పి4 కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొని సమాజంలో సమానత్వం సాధించే లక్ష్యంగా పి4 తీసుకురావడం జరిగిందన్నారు. గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో 19 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ విజన్ యాక్షన్ ప్లాన్ తో రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర 2047 సాధన సమాజానికి మంచి చేసేందుకు ముందుకు రావడం శుభసూచకం అన్నారు. ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ మాట్లాడుతూ జిల్లాలో 1,18,631 బంగారు కుటుంబాలు ఉన్నాయన్నారు. బంగారు కుటుంబాల ప్రాథమిక అవసరాలను గుర్తించడం జరిగిందని వివరించారు. ఇందులో 40 శాతం ఉపాధి అవకాశాలు మెరుగుపడాలని, 20 శాతం వైద్య అవసరాలు ఉన్నాయని, 10 శాతం చిన్న వ్యాపారాలకు సహకారం అవసరమని, మిగిలిన వారు వివిధ అవసరాల కోసం తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, మార్గదర్శులు, బంగారు కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాతులూరు గ్రామానికి మృతదేహాల తరలింపు

**నరసరావుపేట క్రైమ్,మార్చి 30, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని ఓ లాడ్జిలో బలవర్మనానికి పాల్పడిన మత్తు డాక్టర్ తో పాటు భార్య, చిన్నారి మృతదేహాలను సోమవారం నా సాతులూరు గ్రామానికి పోలీసులు తరలించారు. భార్యాభర్తలు గోపి(32), శంకర్ కుమారి (30), కుమార్తె మోనిహ (3)ల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. బలవర్మనానికి సంబంధించి గోపి కుటుంబంలో ఎటువంటి వివాదాలు లేవని బంధువులు కోటేశ్వరరావు తదితరులు తెలియజేశారు. భార్యాభర్తలు ఇరువురు ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు తమకు అర్థం కావడం లేదని వారన్నారు. మూడు సంవత్సరాల చిన్నారి తో పాటు భార్యాభర్తల భౌతిక దేహాలు గ్రామానికి చేరుకోగానే విషాదఛాయలు అక్కడ నెలకొన్నాయి. యువ దంపతులు ఇటువంటి దారుణానికి పాల్పడంపై కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు.

## ఏఎన్‌యు వార్షిక బడ్జెట్ రూ.394.58కోట్లు

### - రూ.3.66లోటుతో పాలకమండలి ఆమోదం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి29, ప్రభాతవార్త:** ఏఎన్‌యు 2026-27 వార్షిక బడ్జెట్‌కు పాలకమండలి ఆమోదం తెలిపింది. రూ.3.66 లక్షల లోటుతో ఆమోదం లభించింది. వార్షిక బడ్జెట్ ను సుమారు రూ.394 కోట్ల 58లక్షలుగా అంచనా వేశారు. అందులో ఆదాయం సుమారు రూ.332 కోట్ల 63లక్షలు కాగా, రూ. 3.66 కోట్లు లోటుగా నిర్ణయించారు. అలాగే ఓపెనింగ్ బ్యాలెన్స్ రూ. 58.29 కోట్లు చూపారు. ఏఎన్‌యు పాలకమండలి సమావేశం సోమవారం సాయంత్రం వీసి ఆచార్య గంగాధరరావు అధ్యక్షతన ఆయన చాంబర్‌లో జరిగింది. అందులో తీసుకున్న నిర్ణయాలలో కొన్ని ఇలా ఉన్నాయి. ఏఎన్‌యు ఇంజనీరింగ్ కళాశాలకు వైఎస్ఆర్ పేరు తొలగించేందుకు ఆమోదం ఇకపై యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీగా మార్పు, జెఎన్‌టియు విజయనగరం ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్‌గా ఉన్న ఆచార్య రాజ్యలక్ష్మి, విక్రమ సింహపురి వర్సిటీ నుంచి డా.శ్రీనివాస్‌లు డిప్యూటేషన్‌కు అనుమతి అయితే వీరికి వేతనాలు ఎలా చెల్లించాలనేది నిర్ణయం తీసుకోలేదు. ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్, ఇంజనీరింగ్ కళాశాలలో స్పేస్ టెక్నాలజీ, ఎంబిఏ లాజిస్టిక్స్ కోర్సులకు ఆమోదం లభించింది. అధికారులు, కో ఆర్డినేటర్ల మార్పు వార్తలు మధ్యాహ్నం వరకు చక్కర్లు కొట్టాయిగానీ వాటిపై కొద్ది రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నారు. కారుణ్య నియామకాలకు సంబంధించి నిబంధనల ప్రకారం ఉద్యోగాల కల్పనకు ఆమోదం, అకడమిక్ కౌన్సెలర్‌ల వేతనాలు పెంపుపై మరొకసారి చర్చ జరగాలని నిర్ణయం. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లకు సర్వీస్ మరో ఏడాది పొడిగింపుకు పాలకమండలి ఆమోదం లభించింది. అలాగే కొద్ది నెలల క్రితం ఇపిఎఫ్ అధికారులు వర్సిటీ నుంచి రూ.6కోట్లు మేర నిధులను తీసుకెళ్లిన విషయంపై సుదీర్ఘ చర్చ జరిగింది. మహాయాన బుద్ధిజం విభాగంలో కొల్లి బసివిరెడ్డి పేరుతో గోల్డ్‌మెడల్ ఇచ్చేందుకు పాలకమండలి ఆమోదించింది. సూపరింటెండెంట్‌గా ఉన్న జవ్వాజి శ్రీనివాసరావు ఏసిబి కేసులో అరెస్టయ్యి కొంత కాలం తరువాత విధుల్లో చేరారు. ఆయనను మరొక సారి విచారించాలని ఏసిబి వర్సిటీని కోరింది. ఇందుకు వర్సిటీ పాలకమండలి ఆమోదించింది. జగ్జీవన్ రాం చైర్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో అధ్యాపక, ఉద్యోగ పోస్టుల భర్తీకి ఆమోదం లభించింది. ఆధునిక పరికరాల కొనుగోలుకు రూసా నుంచి రూ. 9కోట్లుకు ఆమోదం లభించింది. ఎస్సీ వర్గీకరణ జీఓలను పదోన్నతులు, నియామకాలలో అమలు చేయాలని నిర్ణయం, 10మంది విశ్రాంత ప్రొఫెసర్‌లకు ఆర్‌పిఎస్ ద్వారా బకాయిలు చెల్లించాలని, అందుకు ప్రభుత్వం నుంచి ఆ బకాయిలను విడుదల ప్రభుత్వానికి లేఖ రాయాలని నిర్ణయం తీసుకున్నారు.



## రైతుల ఆర్థిక బలోపేతానికి పశుపోషణే కీలక ఆదాయ వనరు : ప్రత్తిపాటి

### -మానుకొండవారిపాలెంలో ఉచిత పశువైద్య శిబిరం ప్రారంభం

**చిలకలూరిపేట, మార్చి 30, ప్రభాతవార్త:** ప్రభుత్వం అందించే ఉచిత పశువైద్యసేవలు, పశుపోషణ రాయితీలు, ప్రోత్సాహకాల్ని రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. చిలకలూరిపేట మానుకొండవారిపాలెంలో పశుసంవర్థక మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి ప్రారంభించి, రైతుల్ని, గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. పశువులకు గాలికుంటు, గొంతువాపు వ్యాధి టీకాలు, గొర్రెలకు నాచు, నీలినాలుక వ్యాధి టీకాలను పశుసంవర్థక శాఖ యంత్రాంగం ఉచితంగా వేస్తోందన్నారు. నట్టల నివారణ మందులతో పాటు, పశువులను పరీక్షించి అవసరమైన అన్నిరకాల మందుల్ని ఉచితంగా అందిస్తున్నారని చెప్పారు. గేదెలు, ఆవులు అనారోగ్యానికి గురైతే పాల దిగుబడి తగ్గుతుందన్నారు. గత ప్రభుత్వం ఇష్టానుసారం, స్వార్థ ప్రయోజనాలకోసం మున్సిపాలిటీలో కలిపిన గ్రామాలను మరలా పంచాయతీలుగా పరిగణించబోతున్నామని ప్రత్తిపాటి చెప్పారు. గ్రామస్తుల కోరిక మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కల్లి వీర రెడ్డి, పశు వైద్యులు డాక్టర్ రాధాకృష్ణ, నాగేశ్వరరావు , దీప్తి, గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్‌కు 3అర్జీలు

### -మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖరరావు

పొన్నూరు, మార్చి 30,ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వివిధ సమస్యలకు సంబంధించి మూడు అర్జీలు అందినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుమ్మా చంద్రశేఖరరావు తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి పిజిఆర్ఎస్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి-1, వ్యవసాయశాఖకు సంబంధించి ఒకటి, ఇరిగేషన్‌కు సంబంధించి ఒకటి అందినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడిఓ వేముల శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




శ్రీ లక్ష్మీ ప్యానతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము,వైకుంఠపురము,తెనాలి,గుంటూరు జిల్లా. ఫోన్ : 9849258960.

ఆర్.సి.నెం.ఎ1/ 01/2026 www.apeprocurement.gov.in తేది.30.03.2026.

**ఇ-టెండరు,సీల్డు టెండరు,బహిరంగవేలము ప్రకటన**

ఈ దిగువ తెలిపిన వివిధ లీజుహక్కులకు ఇ-టెండర్లకు ఇ-టెండరు డౌన్‌లోడ్ తేది.31.03.2026 మంగళవారం ఉ॥గం॥ 10-00 నుండి ది.07.04.2026 మంగళవారం సా॥ గం॥ 04-00ల వరకు,ఇ-టెండరు అప్‌లోడ్ చివరి తేది.07.04.2026 సా॥ గం॥ 04-00ల వరకు మాత్రమే,ప్రైస్ బిడ్ ఓపెన్ తేది.08.04.2026 బుధవారం ఉ॥ గం॥ 10.00లకు సీల్డుటెండరు ఓపెన్ చేయుట ది.08.04.2026 ఉ॥గం॥ 11.00లకు,సీల్డు టెండరు షెడ్యూలు జారీచేయుట ది.31.03.2026 ఉ॥ 10.00 గం॥ల నుండి ది.07.04.2026 సా॥ గం॥ 05-00 వరకు,సీల్డుటెండరు దాఖలు చేయుటకు చివరి తేది.08.04.2026 ఉ॥ గం॥ 10-00లోపు,బహిరంగవేలము ది.08,04,2026 బుధవారం ఉ॥ గం॥ 11-00ల నుండి.

**పాట వివరములు**

| వ.నె. | ఈ-ప్రొక్యూర్‌మెంట్,సీల్డుటెండర్లు,బహిరంగవేలం | డిపాజిట్ రూ. | కాలపరిమితి |
|---|---|---|---|
| 1. | ఫ్యాన్సీ బొమ్మలు అమ్ముకొను లైసెన్సు హక్కు | రూ.2,00,000-00 | ది.08.04.2026 |
| 2. | పార్కింగు ఫీజు వసూలు లైసెన్సు హక్కు | రూ.2,00,000-00 | నుండి |
| 3. | క్యాటరింగు లైసెన్సుహక్కు | రూ.2,00,000-00 | ది.31.03.2028 |
| వ.నె. | సీల్డుటెండర్లు,బహిరంగవేలం | డిపాజిట్ రూ. | |
| 4. | గ్యాసుపొయ్యిల నిర్వాహణ లైసెన్సు హక్కు | రూ.2,00,000-00 | వరకు |
| 5. | పాదరక్షలు భద్రపరచు లైసెన్సు హక్కు | రూ.1,00,000-00 | 2 సం॥ల |
| 6. | కూల్‌డ్రింక్సు అమ్ముకొను లైసెన్సు హక్కు | రూ.5,000-00 | కాలపరిమితి |

శ్రీ స్వామివారి సేవలో
సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి.


## నూతన భవనంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణ

**గుంటూరు క్రైమ్,మార్చి30,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయంలో నూతనంగా నిర్మించిన పి.జి.ఆర్.ఎస్ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార సమావేశం సోమవారం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,ఇతర పోలీస్ ఉన్నతాధికారులతో కలసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు,ఫిర్యాదులు,వినతిపత్రాలను జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు నేరుగా అందజేశారు.ముఖ్యంగా కుటుంబ కలహాలు,ఆర్థిక మోసాలు,సైబర్ నేరాలు,ఇతర వివిధ అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించబడినవి.ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించి,సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశించారు. ప్రజల సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించడం పోలీస్ శాఖ ముఖ్య బాధ్యతగా తెలిపారు.అలాగే, ఫిర్యాదుదారులకు వివిధ మోసాల పట్ల చట్టపరమైన అవగాహన కల్పిస్తూ,అవసరమైన సూచనలు ఇచ్చారు.ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ సమస్యలను పోలీసులకు తెలియజేయాలని సూచించారు.నూతన పి.జి.ఆర్.ఎస్ భవనంలో ప్రజలు సౌకర్యవంతంగా, గౌరవ ప్రదంగా తమ ఫిర్యాదులు పోలీస్ అధికారులకు విన్నవించేందుకు తగిన వాతావరణాన్ని కల్పించారు.ఈ ఏర్పాట్ల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## అవగాహన సదస్సు

**గుంటూరు క్రైమ్, మార్చి30, ప్రభాతవార్త:** అమరావతి రాజధాని ప్రాంతంలోని తుళ్ళూరు హెచ్.ఎస్. ఆర్ కళ్యాణ మండపంలో గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ నిర్మాణ సంస్థల ప్రతినిధులతో భద్రతా అంశాలపై అవగాహన సమావేశం సోమవారం నిర్వహించారు. ఇటీవల రాజధాని ప్రాంతంలో చోటుచేసు కున్న వరుస అగ్ని ప్రమాదాల నేపథ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భం గా రాజధాని ప్రాంతంలో అమలు చేయాల్సిన భద్రతా చర్యలు, సీసీ కెమెరాల ఏర్పాటు, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు, నిర్మాణ స్థలాల వద్ద భద్రతా లోపాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిర్మాణ స్థలాలు, ముఖ్యంగా మెటీరియల్ స్టాక్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు, సరిపడా లైటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రతి స్టాక్ యార్డ్ లేదా డంప్ వద్ద నియంత్రిత ప్రవేశ ద్వారాలు (1 లేదా 2 ఎంట్రీ పాయింట్లు) ఏర్పాటు చేయాలని ,సెక్యూరిటీ గార్డులను నియమించే టప్పుడు తప్పనిసరిగా పోలీస్ వెరిఫికేషన్ చేయించాలన్నారు. పని చేసే సిబ్బంది వివరాలను ప్రతి నెల పోలీస్ శాఖకు అందజేయాలని ,ఫైర్ సేఫ్టీ పరికరాలు తప్పని సరిగా ఏర్పాటు చేయడంతో పాటు ఫైర్ మాక్ డ్రిల్స్ నిర్వ హించాలని, అగ్ని ప్రమాదం జరిగిన సందర్భంలో ఎలా స్పందించాలో సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, నిర్మాణ సంస్థలు భద్రతా ప్రమాణాలను నిర్లక్ష్యం చేయకూడదని,“ న్సూ రెన్స్ ఉంది” అనే నిర్లక్ష్యంతో వ్యవహరించ రాద న్నారు. కావాలని జరిగిన ఘటనలకు ఇన్సూరెన్స్ వర్తించదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సంబంధిత కంపెనీ ప్రతినిధులపై చట్టపరమైన చర్యలు తీసుకుంట ామని హెచ్చ రించారు. అమరావతి ప్రాంతంలో మొత్తం ఆరు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేపడుతు న్నామని, రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేశామని, డ్రోన్ నిఘా ద్వారా పర్యవేక్షణ మరింత బలోపేతం చేశామని, ప్రతి ప్రాంతంలో పోలీస్ పికెట్ ఏర్పాటు సాధ్యం కాకపోవడంతో, సాంకేతిక పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నా మన్నారు. సమావేశంలో పాల్గొన్న నిర్మాణ సంస్థల ప్రతి నిధులు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, సీసీ కెమెరాలు, సెక్యూరిటీ గార్డులు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు పూర్తి స్థాయిలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అమరావతి వంటి సున్నితమైన రాజధాని ప్రాంతంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు. పోలీస్ శాఖ, నిర్మాణ సంస్థలు సమన్వయంతో పనిచేసి రాజధాని ప్రాంత భద్రతను మరింత బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు జిల్లా అదనపు ఎస్పీ (లి వీ) ఏటివి రవికుమార్, తుళ్లూరు డిఎస్పీ మురళీ కృష్ణ, ఎస్బి డీఎస్పీ శ్రీనివాసులు, తుళ్లూరు సీఐ కొంక.శ్రీనివాసరావు, తుళ్లూరు ట్రాఫిక్ సీఐ కోటేశ్వరావు, తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు, మంగళగిరి రూరల్ సీఐ ఏవి బ్రహ్మం, ఎస్బి సీఐలు రాంబాబు, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన ఆర్య చాణక్య చారిత్రాత్మక నాటకం

**గుంటూరు కల్చరల్,మార్చి 30,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని పద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మాగంటి మురళీమోహన్ ద్వితీయ నాటకోత్సవాలు మూడు రోజులపాటు గుమ్మడి శ్రీమన్నారాయణ కళాసమితి 19వ వార్షికోత్సవాలు,వైకె నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ 9వ వార్షికోత్స వాల సందర్భంగా రెండు సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల ముగింపుగా సోమవారం జరిగిన సభా కార్యక్రమంలో అధ్యక్షులు, యువకళా వాహిని, కళావిపంచి గౌరవాధ్యక్షులు డాక్టర్ లంక లక్ష్మీనారాయణ, రామరాజు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, ప్రముఖ ఆడిటర్ యర్రా ఈశ్వరరావు, రంగస్థల నటులు నడింపల్లి వెంకటేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి ఉపాధ్యక్షులు లంకా విజయబాబు అతిధులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. సభానంతరం కంచర్ల సూర్యప్రకాశరావు రచించిన, ఉప్పలూరి సుబ్బారాయశర్మ దర్శకత్వం వహించిన, మహతి క్రియేషన్స్, కళావిపంచి, హైదరాబాద్ వారి ఆర్య చాణక్య చారిత్రాత్మక నాటకం రంగస్థలాభిమానులను మంత్రముగ్ధులను చేసింది. కళాకారులు హావభావాలతో తమ పాత్రల్లో జీవించారు. కళావిపంచి అధ్యక్షులు బొప్పన నరసింహారావు, యువ కళావాహిని అధ్యక్షులు లంకా లక్ష్మీనారాయణ, భాగిశాస్త్రి, సయ్యద్ జానీభాషా, డి.తిరుమలేశ్వరరావు, జి.మల్లికార్జునరావు పాల్గొని కళాకారులను, అతిధులను సత్కరించారు. ఈ సందర్భంగా కాట్రగడ్డ రామకృష్ణ ప్రసాద్, బొప్పన నరసింహారావు మాట్లాడుతూ కార్యక్రమాలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ, ప్రేక్షక దేవుళ్ళకు ధన్యవాదాలు తెలిపారు.



## ఇరువురు దొంగలు అరెస్టు

**గుంటూరు క్రైమ్,మార్చి30,ప్రభాతవార్త:** అంతఃరాష్ట్ర స్థాయిలో దొంగతనాలు చేస్తూ దొంగిలించిన బంగారం, నగదు తో జల్సాలు చేస్తున్న ఇరువురు ని లాలపేట పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 133 గ్రాముల బంగారం, చిన్న వజ్రాలు132, కొంత నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలోని పి.జి.ఆర్.ఎస్ భవనంలో ఎస్పీ వకుల్ జిందాల్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. ఇటీవల సంగడిగుంట ఐ.పి.డి కాలనీ మెయిన్ రోడ్ అపోజిట్ సత్యసాయి విద్యా విహార్ ప్రాంతంలో ఓ కుటుంబం ఇంటి గేటుకి తాళం వేసి ఆసుపత్రికి వెళ్లారు. తిరిగి వచ్చేసరికి బీరువా బద్దలు కొట్టి 246 గ్రాములు బంగారు వస్తువులు కొంత నగదును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసి వెళ్లిపోయారు. దింతో బాధితులు లాలపేట పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో సీఐ ఏవి శివప్రసాద్, ఎస్.ఐ హాసిమ్ దర్యాప్తు కొనసాగించారు. సాంకేతిక ఆధారాలు సేకరించి కానిస్టేబుల్ టి.కిరణ్ కుమార్, పి శంకర్ లను కురామయించి ఉత్తరప్రదేశ్ లోని దజియబాద్ జిల్లా లో గల మురత్ నగర్ అనే ఏరియా నిఘా ఉంచారు. అక్కడ పోలీసు ఉన్నతాధికారుల సహకారంతో ఉత్తరప్రదేశ్, మురదా నగర్, ఘజియబాద్ చెందిన ఇమ్రాన్ ఇమ్రాన్ సైపి పప్పి, అదే ప్రాంతానికి చెందిన రషీద్ ను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఇరువురు నిందితులను విచారించగా పలు రాష్ట్రాల్లో ఎన్నో దొంగతనాలు కేసుల్లో ముద్దాయిలు వున్నారు. వీళ్ళు దొంగిలించిన వస్తువులు ఉత్తరప్రదేశ్ లోనే అమ్మకం చేసేవారు. వచ్చిన సొమ్ముతో విమానాల్లో తిరుగుతూ గోవా, ముస్సోరి, సౌదీ విహార యాత్రకు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టేవాళ్ళు. మిగిలిన నగదుతో మళ్ళీ విమానాల్లో ఢిల్లీ చేరుకుని నేరాలు చేసి ట్రైన్ ఎక్కి వెళుతుంటారు. సంగటిగుంటలో చోరీ చేసిన సొత్తును న్యూఢిల్లీలో ఆలోక్ కన్నా అనే బంగారు వ్యాపారి నుండి బంగారు వస్తువులు స్వాధీన పరుచుకున్నట్టు ఎస్పీ తెలిపారు. ముద్దాయిలను కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్పీ తెలియజేశారు.


IDBI BANK ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

రిటైల్ రికవరీ డిపార్ట్‌మెంట్, డి.నెం.22-11-9, శ్రీ సుభద్ర కాంప్లెక్స్, తటవర్తి వారి వీధి, సండే మార్కెట్, భీమవరం - 534201, ఆంధ్రప్రదేశ్.

**షోకాజ్ నోటీసు**

ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్లు మరియు లార్జ్ డీఫాల్టర్లు వ్యవహారం పైన RBI మాస్టర్ డైరెక్షన్ తేదీ 30 జూలై 2024 (RBI మాస్టర్ డైరెక్షన్) ననుసరించి ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్లను గుర్తించే ప్రక్రియను చేపట్టి, ఐడిబిఐ బ్యాంక్ వారిచే జారీ చేయబడిన షోకాజ్ నోటీసులు (SCN) తేదీ 30 సెప్టెంబర్ 2025న ఈ క్రింద తెలిపిన వ్యక్తులకు ఇవ్వటమైనది మరియు తిరిగి వచ్చినవి/బట్వాడా కాలేదు.

| పేరు & చిరునామా | హోదా | ఉద్దేశ పూర్వక ఎగవేతకు ప్రమాణాలు |
|---|---|---|
| 1) శ్రీ రాజేష్ కైకపల్లి, తండ్రి: బుజ్జి, డి.నెం.5-42, లంకపల్లి, ఇందిరాకాలనీ, ఘంటసాల, కృష్ణా జిల్లా-534236, ఆంధ్రప్రదేశ్ | ఋణగ్రహీత | Clause No.3(1)(t)(i)(C) [read with 3(1)(s)] |
| 2) శ్రీ బుజ్జి కొల్లూరి, తండ్రి: సోమయ్య, 29-148-సి, హరిజనవాడ, వార్డు-36, మచిలీపట్నం, కృష్ణా జిల్లా-521001, ఆంధ్రప్రదేశ్ | ఋణగ్రహీత | Clause No.3(1)(t)(i)(C) [read with 3(1)(s)] |
| 3) శ్రీ పురుషోత్తంరాజు రంగరాజుల, తండ్రి: రంగరాజు, 7-149/1, చినమిరం గ్రామం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534201, ఆంధ్రప్రదేశ్ | ఋణగ్రహీత | Clause No.3(1)(t)(i)(C) [read with 3(1)(s)] |
| 4) శ్రీ వెంకటప్పయ్య యాండ్రపాటి, తండ్రి: చిన్న, రుద్రవరం గ్రామం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా-521001, ఆంధ్రప్రదేశ్ | ఋణగ్రహీత | Clause No.3(1)(t)(i)(C) [read with 3(1)(s)] |
| 5) శ్రీ సత్యనారాయణ రావు కొల్లూరి, తండ్రి: చిన్న ఆదిశేషు, 29/147-సి-1, వార్డు-29, జైహింద్ హైస్కూల్ ఏరియా, ఐందరు టౌన్, మచిలీపట్నం-521001, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ | ఋణగ్రహీత | Clause No.3(1)(t)(i)(C) [read with 3(1)(s)] |
| 6) శ్రీ వెంకటేశ్వర రావు కొల్లూరి, తండ్రి: పెద్ద ఆదిశేషు, 29/147-సి-1, వార్డు-36, హరిజనవాడ మచిలీపట్నం-521001, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ | ఋణగ్రహీత | Clause No.3(1)(t)(i)(C) [read with 3(1)(s)] |
| 7) శ్రీపాండురంగారావు గుమ్మడి, తండ్రి: ధర్మరాజు, హెచ్‌నెం.2-17, రుద్రవరం, మచిలీపట్నం-521001, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ | ఋణగ్రహీత | Clause No.3(1)(t)(i)(C) [read with 3(1)(s)] |
| 8) శ్రీ అంజయ్య మాతంగి, తండ్రి: రాఘవులు, 29-27-48/477, వార్డు-37, 3వ లైన్, భానుప్రసాద్ కాలనీ, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522002 | ఋణగ్రహీత | Clause No.3(1)(t)(i)(C) [read with 3(1)(s)] |
| 9) శ్రీ సామేలు నల్లబోలు, తండ్రి: జోసెఫ్, డి.నెం.1-581, శారదా నగర్, వార్డు నెం.1, మరియమ్మపేట, మచిలీపట్నం-521001, ఆంధ్రప్రదేశ్. | ఋణగ్రహీత | Clause No.3(1)(t)(i)(C) [read with 3(1)(s)] |
| 10) శ్రీ శ్రీనివాసరావు చేటిన, తండ్రి: వెంకటేశ్వరరావు, హెచ్.నెం.28-4-81, శాంతి నగర్, 7వ వార్డు, వార్డు-1, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-522002. | ఋణగ్రహీత | Clause No.3(1)(t)(i)(C) [read with 3(1)(s)] |
| 11) శ్రీ వెంకటేశ్వరరావు గుమ్మడి, తండ్రి: ధర్మరాజు, 1-145, రుద్రవరం, మచిలీపట్నం-521001, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ | ఋణగ్రహీత | Clause No.3(1)(t)(i)(C) [read with 3(1)(s)] |

షోకాజ్ నోటీసు (SCN) ను ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, డి.నెం.22-11-9, తటవర్తి వారి వీధి, సండే మార్కెట్, భీమవరం-534201, ఆంధ్రప్రదేశ్

e-mail ids: v.vijaykumar@idbi.co.in & kammari.sanjeevulu@idbi.co.in,

వారి నుండి స్వయంగా లేదా గుర్తింపు రుజువు దాఖలు చేయుట ద్వారా అధీకృత వ్యక్తి పొందవచ్చును. పైన తెలిపిన వ్యక్తి (వ్యక్తులు), వారు కోరుకున్నట్లయితే, వారిని ఎందుకు ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్‌గా ప్రకటించ కూడదో మరియు వారికి ఎందుకు నివేదించకూడదో ఈ ప్రకటన ప్రచురించిన 21 దినములలోగా కారణాలు తెలియచేయవలెను. ఈ నోటీసు తేదీ నుండి 21 దినములలోగా ఈ షోకాజ్ నోటీసు (SCN) పైన ఎలాంటి వ్యతిరేక అభ్యంతరములు /ప్రాతినిధ్యం ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి అందనిచో, వారికి ఇందుపై దాఖలు చేయుటకు ఏమి లేదని భావించబడుతుంది మరియు వారిని ఉద్దేశ్యపూర్వక డిఫాల్టర్లుగా వర్గీకరించుటకు ఐడిబిఐ బ్యాంక్ సన్నద్ధమవుతుంది. ఉద్దేశ్యపూర్వక డిఫాల్టర్లుగా (ఎగవేతదారులు) ప్రకటించిన తర్వాత, RBI మాస్టర్ డైరెక్షన్స్ మరియు/లేదా RBI మార్గదర్శకాలు ప్రకారం పైన తెలిపిన వ్యక్తి (వ్యక్తులు) పైన చర్యలు చేపట్టే హక్కును ఐడిబిఐ బ్యాంక్ కలిగి ఉంటుంది.

తేది : 30.09.2025
ప్రదేశం : భీమవరం

భవదీయులు,
వి.విజయ్‌కుమార్,
డిజిఎం ఆర్ఆర్, హైదరాబాద్ జోన్

# 13 గ్రామాల్లో నూరుశాతం పన్ను వసూలు

### -రూ.15,57,000 వసూలు చేయాల్సి ఉంది -డిప్యూటీ ఎంపిడిఓ వేముల శ్రీనివాసరావు

పొన్నూరు, మార్చి 30,ప్రభాతవార్త: పొన్నూరు మండలంలోని 29 గ్రామ పంచాయితీలకు సంబంధించి ఈ ఏడాది రూ.1,40,55,000 వసూలు చేయాల్సి ఉంది. అయితే ఇందులో 13గ్రామా పంచాయితీల్లో నూరుశాతం పన్నువలు వసూలు చేసినట్లు డిప్యూటీ ఎంపిడిఓ వేముల శ్రీనివాసరావు చెప్పారు. ఆలూరు, ఆరెమండ, దండమూడి, గాయంవారిపాలెం, జడవల్లి, కొండముది, మామిళ్ళపల్లి, మునిపల్లె, నండూరు, పెద ఇటికంపాడు, సీతారామపురం,



తాళ్ళపాలెం, వల్లభరావుపాలెం గ్రామాల్లో నూరుశాతం ఇంటి పన్ను వసూలు చేయడం జరిగిందన్నారు. మిగిలిన 16గ్రామాల్లో రూ.1,05,05,000 వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.89,48,000వసూలు చేయడం జరిగిందన్నారు. మిగిలిన రూ.15,57,000లను ఈ నెలాఖరులోపు అనగా ఈ నెల 31వ తేదీ సాయంత్రం లోపు వసూలు చేయాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశాలిచ్చామన్నారు. గృహ యజమానులు కూడా సహకరించి పన్నులను చెల్లించాలన్నారు. మంచినీటి కుళాయికి సంబంధించి కొండముది గ్రామంలో రూ.79,504 వసూలు చేయడంతో నూరుశాతం పూర్తి అయినట్లు చెప్పారు. గ్రామాల్లోని ప్రజలకు మౌళిక వసతులు కలి ్పంచాలంటతే తప్పని సరిగా ఇంటి పన్నులు త్వరితగతిన చెల్లించి సహకరించాలని కోరారు.

# ఏఎన్‌యులో ఏఐ లింగ్విస్టిక్ట్ ల్యాబ్ అవసరం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి29, ప్రభాతవార్త:** ఆధునిక విద్యలో సాంకేతికత, భాషా విజ్ఞాన సమన్వయంపై విలువైన ఆలోచనలకు సదస్సులు, వర్క్‌షాప్‌లు దోహదపడతాయని యుఏఇలోని కాగ్నిటివ్ ఏఐ అండ్ అడ్వాన్స్డ్ సిస్టమ్ ఇన్నోవేషన్ ఫౌండర్ చైర్మన్ డా. ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. ఏఎన్‌యులో ఏఐ లింగ్విస్టిక్స్ ల్యాబ్ ఏర్పాటుకు తనవంతు సహకారం అందిస్తామని వివరించారు. ఏఎన్‌యులోని ఇంగ్లీష్ విభాగంలో లింగ్విస్టిక్స్ ఇన్ యాక్షన్: ఎంపవరింగ్ ఇంగ్లీష్ ఎడ్యుకేటర్స్ విత్ అప్లైడ్ ఇన్‌సైట్స్ అనే అంశంపై వారం రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సోమవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి గౌరవ



అతిథిగా పాల్గొన్న రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎఫ్‌డిపి డైరెక్టర్ డాక్టర్ ఇ.భవాని అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రిజిస్ట్రార్, ఇంగ్లీష్ విభాగాధిపతి ఆచార్య బి.కరుణ, ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్‌కుమార్, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ప్రొఫెసర్ జి.వి.రత్నాకర్, కృష్ణా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈ. దిలీప్, ఇంగ్లీష్ విభాగం అధ్యాపకులు ఆచార్య చెన్నారెడ్డి, డాక్టర్ మంజూష, డాక్టర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గుంటూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు

### -అధ్యక్ష పదవికి ద్విముఖ పోటీ
### - ప్రధాన కార్యదర్శి పదవికి త్రిముఖ పోటీ

గుంటూరు లీగల్, మార్చి 30, ప్రభాతవార్త: **గుంటూరు బార్** అసోసియేషన్ కు 202627 సంవత్సరానికి మంగళవారం ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఏడాది 2018 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తామని ప్రస్తుత బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యంగలశెట్టి శివ సూర్యనారాయణ తెలిపారు. అధ్యక్ష పదవికి గత ఏడాది పరాజయం చవిచూసిన మధిర నాగేశ్వరరావుతో సీనియర్ న్యాయవాది చింతలపాటి వెంకటరామయ్య తలపడనున్నారు. ఉపాధ్యక్ష పదవికి యేమినీడి లక్ష్మీ శైలజ, బద్దూరి రేవతి పోటీలో ఉండగా, ప్రధాన కార్యదర్శి పదవికి యరసాని అజయ్ కుమార్, పిల్లి శ్యాం, నారదాసు వీర మణీంద్రబాబు బరిలోకి దిగడంతో త్రిముఖ పోటీ ఏర్పడింది. సంయుక్త కార్యదర్శి పదవికి కొమ్మినేని చంద్రశేఖర్, పందిటి ఏసు ప్రసాద్ పోటీ పడుతున్నారు. కోశాధికారి పదవికి పి.కామాక్షమ్మ, ఆకుల లక్ష్మీ సుజాత తలపడనుండగా, లైబ్రరీ కార్యదర్శి పదవికి రాగిడి కాంతారావు, పూదోట రాజేష్ లింగం పోటీ పడుతున్నారు. మూడు సీనియర్ ఎగ్జిక్యూటివ్ పదవులకు చెల్లి దయారత్నం, షేక్ ఫరూక్, సిద్ధా సత్యనారాయణ, ముప్పాళ్ళ సత్యసాయి బాబు పోటీ చేస్తున్నారు. మరో మూడు జూనియర్ ఎగ్జిక్యూటివ్ పదవులకు పెద్దింటి చైతన్య గాంధీ, మోపూరి దివ్య వెంకట శివ నాగజ్యోతి, షేక్ ఇజ్దాని భాష, రమావత్ లలిత, తోట నీలగిరి రాజు, రాయపూడి శ్రీనివాసరావు, వంగా వెంకటేష్, మత్తే విజయ్ ప్రతాప్ పోటీ చేస్తున్నారు. మహిళా కార్యవర్గ సభ్యురాలు పదవికి కందెపు కవిత, లావు కిరణ్మయి, కె.ఎస్.లక్ష్మీ తిరుపతమ్మ తలపడుతున్నారు. ఇలాఉండగా క్రీడలు, సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా కుప్పాల హనుమంతరావు, మహిళా న్యాయవాది ప్రతినిధిగా అడపా ఇందిర, సీనియర్ మహిళా ఎగ్జిక్యూటివ్ గా సింగపోగు బేబీ అన్నపూర్ణ ఝాన్సీ ఏకగ్రీవమయ్యారు. ఎన్నికలు ముగిసిన అనంతరం వెంటనే కౌంటింగ్ ప్రారంభించి రాత్రి 9 గంటల లోపు ఫలితాలు ప్రకటిస్తామని సూర్యనారాయణ వివరించారు.

# సక్రమంగా బ్యాంకు రుణాలను తిరిగి చెల్లించాలి

**కొల్లిపర, మార్చి 30, ప్రభాతవార్త:** మండలంలోని డ్వాక్రా మహిళలు బ్యాంకు ద్వారా పొందిన రుణాలను సక్రమంగా తిరిగి చెల్లించాలని ఎపిఎం రమాదేవి



చెప్పారు.సోమవారం కొల్లిపర స్త్రీ శక్తి భవనంలో యానిమేటర్లు, పొదుపు సంఘాల సభ్యుల సమీక్షా సమావేశం జరిగింది.డ్వాక్రా గ్రూపుల సభ్యులకు బ్యాంకు రుణాలపై తగిన సూచనలు, సలహాలనిచ్చారు.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు ఎక్కువ పొదుపు చేసుకుంటే ఎక్కువ రుణాలు పొందేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.స్త్రీ నిధిలో డ్వాక్రా సభ్యులు పొదుపు చేసుకోవాలని ఆమె సూచించారు.ప్రతి నెలా సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత డ్వాక్రా సంఘాల సభ్యులపై ఉందన్నారు.ఈ సమావేశంలో సిసిలు బుజ్జిబాబు,విజయ్‌కుమార్ ,ప్రమీలాదేవి,టి.మధు,ఎంఎస్ఎ సీతామహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కెజి బేసిన్ గ్యాస్ రాష్ట్రానికి ఉపయోగపడేలా తగు చర్యలు తీసుకోవాలి

**గుంటూరు కల్చరల్,మార్చి 30,ప్రభాతవార్త :** ఈ సంక్షోభ సమయంలో కృష్ణా-గోదావరి బేసిన్ గ్యాస్ ఉత్పత్తిలో సగం రాష్ట్ర అవసరాలకు కేటాయించాలని 12వ ఆర్థిక సంఘం కూడా ఇదే సిఫార్సు చేసిందని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.రిలయన్స్ యాజమాన్యం మన రాష్ట్రంలో దొరికే గ్యాస్‌ని పైప్‌లైన్ల ద్వారా మహారాష్ట్ర,గుజరాత్ లకు గ్యాస్ సరఫరా చేసుకొని,విదేశాలకు పంపి వేలకోట్లు సంపాదిస్తున్నార న్నారు.12వ ఆర్థిక సంఘం సిఫార్సు ప్రకారం మనరాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ అయిల్‌లో సగం మన రాష్ట్రానికే ఇవ్వాలని అలా జరగడం లేదని ఇందులో కేంద్రానికి ఉన్న వాటాలో సగం వాటా రాష్ట్రానికి ఉచితంగా ఇవ్వాలని అదే ఇవ్వడం లేదని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.

# ఉచిత మెగా వైద్య శిబిరం

**గుంటూరు కల్చరల్,మార్చి 30,ప్రభాతవార్త :** స్థానిక బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ డిగ్రీ కళాశాల వరుణ వారి ఆధ్వర్యంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో డాక్టర్స్ సూచనల మేరకు పేషంట్లకు బిపి,షుగర్,క్యాన్సర్ స్క్రీనింగ్,ఈసీజి,డిజిటల్ స్కాన్ ఫర్



స్మిల డిజైన్,బీమ్డ్ మరియు కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి ఉచిత మందులు అందించారు. అల్లోపతి, హోమియోపతి,ఆయుర్వేదిక్ సంయుక్తంగా నిర్వహించిన ఈ శిబిరం ఎంతో ప్రజా ప్రయోజనానికి సహకరించాయి.సుమారు 550మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఈ శిబిరంలో పలు విభాగాలకు చెందిన డాక్టర్స్ పాల్గొన్నారు.డాక్టర్ కొత్తమాసు దినేష్,డాక్టర్ సంపత్ కుమార్,డాక్టర్ జి.వై.ఎస్.భాస్కర్,డాక్టర్ లక్ష్మీశ్రావణి,డాక్టర్ అమరదీప్తి ప్రవల్లిక,డాక్టర్ ఎం.అనురాధ తదితరులు పాల్గొన్నారు.మెడికల్ క్యాంప్‌కు సహకరించిన వైద్యులను,వైద్య సేవా బృందానికి,మెడికల్ క్యాంపు వేదిక ఏర్పాటుకు సహకరించిన బండ్లమూడి హనుమాయమ్మ డిగ్రీ కళాశాల యాజమాన్యానికి మరియు వరుణ హౌస్ సభ్యులకు,ఈ వైశ్య వరుణ హౌస్ ప్రెసిడెంట్ చీమకుర్తి ప్రవీణ్‌కుమార్,సెక్రటరీ కొప్పురావూరి రామకృష్ణ,ట్రెజరర్ కంతేటి గోపి ధన్యవాదాలు తెలియజేశారు.

# పాత్రికేయుడిగా,రచయితగా పతంజలి పాత్ర అద్వితీయమైంది

**గుంటూరు కల్చరల్,మార్చి 30,ప్రభాతవార్త :** సమాజం పట్ల,సాహిత్యం పట్ల,జీవితం పట్ల నిబద్ధత కలగిన రచయిత పతంజలి అని,ఆయుర్వేద వైద్యునిగా కథా రచయితగా నవలా రచయితగా జర్నలిస్టుగా బహుముఖ ప్రజ్ఞాశాలి పతంజలి అని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నవారు నివాళులర్పించారు.సంస్థ కార్యాలయంలో జరిగిన ప్రముఖ రచయిత కె.ఎన్.వై.పతంజలి జయంతి సభలో కళాసౌధ అధ్యక్షుడు బిళ్ళా అశోక్ మాట్లాడుతూ పతనమవుతున్న మానవ విలువలను క్షీణిస్తున్న సమాజాన్ని తన సాహిత్యమనే ఔషధంతో నమం చేయాలని భావించిన సారస్వత వైద్యుడు పతంజలి అన్నారు.ప్రముఖ కవి జమదగ్ని మాట్లాడుతూ అన్యాయాన్ని ఎత్తి చూపటమే తన సాహిత్య లక్ష్యంగా కథలు రాసిన గొప్ప కథకుడు పతంజలి అన్నారు.కార్యక్రమంలో రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మీ,సాహితీవేత్త ప్రసాదరావు,కవి ఎం.సుభద్ర లు నివాళులర్పించారు.

# ఏ దేశానికైనా యువత చాలా విలువైన సంపద

**గుంటూరు కల్చరల్,మార్చి 30,ప్రభాతవార్త :** ఏ దేశానికైన యువత చాలా విలువైన సంపదని ఏ విషయంలో మార్పుకైనా యువత పాత్ర చాలా ముఖ్యమని లేకుంటే మార్పు చాలా కష్టమని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ముఖాముఖ కార్యక్రమంలో మాట్లాడుతూ జన విజ్ఞానవేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బి.బ్రహ్మారెడ్డి అన్నారు.కార్యక్రమానికి యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ అధ్యక్షత వహించారు.జాతీయ అధ్యక్షులు వి.బ్రహ్మారెడ్డి అనేక సమకాలీన అంశాలపై అవగాహన సభ్యులకు అవగాహన కలగజేశారు.ఈ సమావేశంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు సేతు రామేశ్వరరెడ్డి,యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్,ఆచార్య టి.రత్నారావులు పాల్గొని ప్రసంగించారు.

# లయన్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి టౌన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సత్తెనపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి టౌన్‌కు సంబంధించి 2026-2027 సంవత్సరానికిగాను కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రస్తుత ప్రెసిడెంట్ గారైన బండ్లమూడి వీరాంజనేయులు కార్యాలయంలో సభ్యులందరినీ సమావేశ పరిచి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. 2026-2027సంవత్సరానికి క్లబ్ నూతన అధ్యక్షునిగా పెద్దింటి వెంకటేశ్వర్లు ,ప్రధాన కార్యదర్శిగా ముద్దా రమేష్ బాబు , ట్రెజరర్‌గా డాక్టర్ రామకృష్ణమాచార్యులును ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు సంధానకర్తలుగా లయన్



కంబాల వెంకటేశ్వరరావు ,లయన్ వై పి. మురళీకృష్ణ వ్యవహరించారు. మిగతా సభ్యులు లయన్ కోట వెంకటేశ్వర్లు,లయన్ మంచికంటి వెంకటేశ్వరరావు,లయన్ రామకోటయ్య,లయన్ విష్ణు,రాజ, సాంబశివయ్య,సెక్రటరీ ముద్దా రమేష్ బాబు,బి.రోశయ్య ,ఉమామహేశ్వరరావు, గ్రంథశిల శ్రీనివాసరావు, తోట పద్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి

### -పట్టణంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన చలువ పందిళ్ల సందర్శన

చిలకలూరిపేట, మార్చి 30, ప్రభాతవార్త: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో పలుచోట్ల జరుగుతున్న మూడోరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి..



భక్తులు, ఆలయాల నిర్వాహకులు అబ్బురపరిచేలా ఏర్పాటు చేసిన నవమి పందిళ్లను (చలువ పందిళ్లు) ఆదివారం పరిశీలించారు. పలు చోట్ల పూజలందుకుంటున్న రాములోరి విగ్రహాలను దర్శించుకుని, అర్చకులు ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బాలాజీ సంఘం, స్టీల్ దుకాణాల వీధి, మైదానం.. గౌడ వీధులు, చిల్లర కొట్ల బజార్, షరాఫ్ బజార్ లలో ప్రతిఏటా మాదిరే ఈ ఏడాది నవమి వేడుకల కోసం సిద్ధం చేసిన పందిళ్లను ప్రత్తిపాటి పరిశీలించారు. విద్యుత్ దీపకాంతులు, రంగురంగుల అలంకరణలతో ధగధగలాడుతున్న పందిళ్లలో కలియతిరిగిన ప్రత్తిపాటి.. స్థానిక దుకాణదారులు, ప్రజలతో మాట్లాడారు. శ్రీరామ నవమి వేడుకల్ని ఏటా శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించడం చిలకలూరిపేట పట్టణ వాసులకే దక్కిందని ప్రత్తిపాటి కొనియాడారు. టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, చెవూరి కృష్ణమూర్తి , అమరా రమాదేవి, కొత్త కోటేశ్వరరావు, కనమర్లపూడి రమేష్, తుబాటి శ్రీహరి, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు, పాల్గొన్నారు.

# మురికిపూడి బోటు వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి 30, ప్రభాతవార్త:** రూరల్ మండలం, మురికిపూడి గ్రామం నందు వేంచేసియున్న శ్రీ బోటు వీరాంజనేయస్వామి వారి తిరునాళ్లో ( 50వ వార్షికోత్సవ వేడుకల్లో ) ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా



విచ్చేసి, కమిటీ వారు ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ బోటు వీరాంజనేయ స్వామి వారి మీద భక్తులకు అచంచలమైన నమ్మకం, విశ్వాసం ఉన్నాయని, కూటమి పాలనలో సర్వమత సమానత్వం ఉప్పొంగుతుందని, అన్ని మతాల ప్రజలు సంతోషంగా తమ ఆచారా వ్యవహారాలు, పండుగలు జరుపుకుంటున్నారని అన్నారు.

# రెవెన్యూ చలివేంద్రం ప్రారంభం

**రొంపిచర్ల, మార్చి 30 ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన రెవెన్యూ చలివేంద్రాన్ని తహశీల్దార్ బి.నిర్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలమును దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇక్కడ రెవెన్యూ చలివేంద్రం ప్రారంభించామని తెలిపారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే అర్జీదారులు, రైతులు చలివేంద్రంలో చల్లటి మంచినీరు తాగి సేద తీరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కోటేశ్వరరావు, విఆర్ఓ యువరాజ్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఖబరస్తాన్ అభివృద్ధి కమిటీ ఆర్థిక సహాయం

**నరసరావుపేట టౌన్, మార్చి 30, ప్రభాతవార్త :** నరసరావుపేటలోని బాబాపేటకు చెందిన షేక్. నన్నీ తీవ్ర అనారోగ్యంతో మరణించారు. నన్నీ దంపతులు చాలా పేద



కావడం, బంధువులు ఎవ్వరూ లేకపోవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదేశాలతో నరసరావుపేట ఖబరస్తాన్ అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ షేక్. మీరావలి మరణించిన వ్యక్తి మట్టి ఖర్చుల నిమిత్తం నన్నీ కుమారుడు షేక్. జిలానీకి రూ. 4000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్. అబ్దుల్ గఫార్, నరసరావుపేట మాజీ కౌన్సిలర్, షేక్. కరీముల్లా, షేక్. మాబు, షేక్. రఫీ, ఖబరస్తాన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చిత్తుబొమ్మ ఆట ఆడుతున్న వ్యక్తులు అరెస్టు

**నరసరావుపేట క్రైమ్ మార్చి 30, ప్రభాతవార్త :** మండలంలోని కేసానుపల్లి శివారులో చిత్తుబొమ్మ ఆట ఆడుతున్నారన్న సమాచారం మేరకు రూరల్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 12 మందిని అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్సై రుద్రకోట శ్రీకాంత్ సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎస్పీ బి కృష్ణ రావు ఆదేశాల మేరకు సీఐ ఎం వి సుబ్బారావు ఆధ్వర్యంలో దాడులు చేయడం జరిగిందన్నారు. ఈ దాడులలో అరెస్టు అయిన వారి నుండి రూ. 14 వేలు స్వాధీనం చేసుకోవడం జరిగింది అన్నారు. జూదము, పేకాట లాంటి చట్ట వ్యతిరేకమైన పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# డా. రామలింగారెడ్డి మ్యాక్సీవిజన్ ఉచిత కంటి వైద్య శిబిరం

**రొంపిచర్ల, మార్చి 30, ప్రభాతవార్త :** స్థానిక బిసి కాలనీలోని టిటిడి కళ్యాణ మండపంలో నరసరావుపేటకు చెందిన డాక్టర్ రామలింగారెడ్డి మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ వారి సహకారంతో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాణ్యమైన కంటి వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ఈ వైద్య శిబిరమునకు వచ్చే వారు తమ వెంట ఆధార్ కార్డులు తీసుకుని రావాలని చెప్పారు. అదే విధంగా శుక్లం ఆపరేషన్ చేయించుకునే వారికి ఉచిత రవాణా సౌకర్యం ఉంటుందని చెప్పారు. మండల ప్రజలు ఈ వైద్య శిబిరంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# సేవా కార్యక్రమాల ద్వారా ప్రత్యేక గుర్తింపు

### -లయన్స్ క్యాబినెట్ అడ్వయిజర్ సాంబశివరావు

**పొన్నూరు, మార్చి 30,ప్రభాతవార్త:** సేవా కార్యక్రమాల ద్వారానే సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం లభిస్తుందని, ఈ విషయంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, తెలుగు పండితులు సూరా రామారావు ముందు వరుసలో ఉన్నారని లయన్స్ క్యాబినెట్ అడ్వయిజర్ ఆకుల సాంబశివరావు



అన్నారు. లయన్స్‌క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు గాను లయన్స్ ఇంటర్నేషనల్ సూరా రామారావుకు పిఎంజెఎఫ్ పిన్‌ను మంజూరు చేసింది. ఈ పిన్‌ను ఆకుల సాంబశివరావు చేతుల మీదుగా సూరా రామారావు అందుకున్నారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నన్నపనేని రఘునాథ్ మాట్లాడుతూ సూరా రామారావు తెలుగు పండితులుగా, ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించి ఎందరికో విద్యాబుద్ధులు నేర్పించారన్నారు. ఉద్యోగవిరమణ పొందిన తర్వాత కూడా తన వంతుగా సమాజసేవకు అంకితం కావాలని భావించి లయన్స్‌క్లబ్ సభ్యత్వం తీసుకొని లయన్స్‌క్లబ నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ పది మందికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా సూరా రామారావును పబ్బిశెట్టి త్రినాథ్‌గుప్తా, లయన్స్‌క్లబ్ మహిళాక్లబ్ అధ్యక్షురాలు బేతాళ ఝాన్సీరాణి, ఫ్రెండ్లీ వాకర్స్‌క్లబ్ అధ్యక్షుడు సీఎస్ఆర్కె శర్మ, లక్ష్మణరావు లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు అభినందించారు.

# పలువురిని పరామర్శించిన అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, మార్చి 30,ప్రభాతవార్త:** వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పార్టీ నాయకులను, కార్యకర్తలను పరామర్శించి ధైర్యం చెప్పారు. మండల పరిధిలోని నండూరు గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు మాదిరెడ్డి శ్రీనివాస రావుకు సంబంధించిన వరి కుప్ప దగ్ధమైన విషయం తెలుసుకొని అంబటి బాధితుడు మాదిరెడ్డిని పరామర్శించారు. మాచవరం



గ్రామానికి చెందిన జిల్లా ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండాబత్తిన శ్యామ్‌సన్ ప్రమాదలంలో గాయపడిన విషయం తెలుసుకొని ఆయన్ను పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. మండలంలో ఇంకా పలువురిని పరామర్శించారు. అంబటి వెంట వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ అధ్యక్షుడు ఆకుల వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు చింతలపూడి మురళీకృష్ణ, ఎందేటి వెంకటసుబ్బయ్య, షేక్ నాజర్, దేవరకొండ గోపి తదితరులున్నారు.

# ఎస్ఆర్‌ఎంలో పీహెచ్‌డీ అడ్మిషన్లు ప్రారంభం

### -ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.36 వేలు స్టయిఫండ్

**మంగళగిరి, మార్చి 30, ప్రభాతవార్త :** ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో పీహెచ్ డీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. సైన్స్, లిబరల్ ఆర్ట్స్, మేనేజ్మెంట్ కోర్సుల్లో బీటెక్, పీజీ పూర్తి చేసిన విద్యార్థులు పీహెచ్ డీ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని యూనివర్సిటీ రీసెర్చ్ డీన్ ఆచార్య రంజిత్ థాపా సోమవారం నాడొక ప్రకటనలో పేర్కొన్నారు. పీజీలో 60 శాతం, బీటెక్ లో 80 శాతం మార్కులతో పాసైన వారు ఆన్ లైన్ లో.దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఏప్రిల్ 23లోగా



దరఖాస్తులు యూనివర్సిటీ కి అందాల్సి ఉంటుందనీ, అదే నెల 25న జరిగే ఆన్ లైన్ పరీక్షకు విద్యార్థులు హాజరు కావాల్సి ఉంటుందని వివరించారు. ఈ పరీక్షలో క్వాలిఫై అయిన విద్యార్థులను ఇంటర్వ్యూ పద్ధతిలో పీహెచ్ డీ కి ఎంపిక చేయనున్నామని వివరించారు. పీహె డీ కి ఎంపికైన విద్యార్థులకు ట్యూషన్ ఫీజు ఉండదనీ, యూనివర్సిటీనే నెలకు రూ.36 వేలు స్టయిఫండ్ గా ఇవ్వనుందని వివరించారు. ఆసక్తిగల విద్యార్థులు ఎస్ఆర్ ఎం యూనివర్సిటీ (ఏపీ) వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చనీ, పూర్తి వివరాల కోసం 806 9886 999 ఫోన్ నెంబరులో సంప్రదించాలని కోరారు.

# ఉచిత చలివేంద్రంను ప్రారంభించిన డాక్టర్ సింగరాజు

**నరసరావుపేట టౌన్, మార్చి 30 ప్రభాతవార్త :** స్థానిక పల్నాడు రోడ్ లోని అనన్య హాస్పిటల్స్ లో సోమవారం సింగరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని మజ్జిగ ఇచ్చి ప్రముఖ వైద్యులు, టీడీపీ నాయకులు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, జనసేన నాయకులు వీరవల్లి వంశీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సింగరాజు మాట్లాడుతూ పల్నాడు వాసుల దాహార్తిని తీర్చేందుకు సుమారు రూ.2 లక్షల విలువ గల ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసి, 24



గంటలు అందరికి ఉచిత కూలింగ్ వాటర్ ని అందుబాటు ఉండేలా చేశామన్నారు. నిత్యం కొన్ని వందల మంది ప్రయాణికులు, పాదాచారులు ఈ ఉచిత మంచినీటి ఉచిత చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రముఖులకు సన్మానించిన రోటరీ క్లబ్ సభ్యులు

**నరసరావుపేట టౌన్, మార్చి 30 ప్రభాతవార్త :** స్థానిక వినుకొండ రోడ్డులోని రోటరీ భవనంలో సోమవారం పట్టణానికి ప్రముఖులకు ఘనంగా సత్కరించి, మెమొంటోతో సన్మానించారు. (ఐసిఏఐ) ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా 202627 సంవత్సరానికి నేషనల్ రీసెర్చ్ కమిటీ మెంబర్ గా ఎంపికైన రొటేరియన్, చార్టెడ్ అకౌంటెంట్ చేకూరి సాంబశివరావుకు, రోటరీ ఇంటర్నేషనల్ 202526 సంవత్సరం రోటరీ వుమెన్, ఏఎన్యూ నుండి 202526 పిహెచ్డి పొందిన ప్రముఖ న్యాయవాది చీమకుర్తి నాగలక్ష్మి సునీతకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈశ్వర్ ఇంజనీరింగ్



కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్, నరసరావుపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు షేక్. కరీం మొహిద్దిన్, సెక్రటరీ భవనం మునీందర్ రెడ్డి, పొత్తూరి శివనాగరాజు, రోటరీ ఇంటర్నేషనల్ త్రీ వన్ ఫైవ్ జీరో పాస్ట్ గవర్నర్లు కేపీ రంగారావు, తాళ్ల రాజశేఖర్ రెడ్డి, రోటరీ క్లబ్ డైరెక్టర్లు ఎస్.కె. జిలానీ మాలిక్, మేళ్లచెరువు సుమిత్ర కుమార్, జమ్ముల రాధాకృష్ణ, మామిడి సుబ్బారావు, కపలవాయి రమేష్ చంద్ర దత్తు, కపలవాయి రాజేంద్రప్రసాద్, కాకుమాను రాఘవరావు, మురారి శెట్టి వెంకటేశ్వరరావు, పోటు అచ్యుత్, కొత్తూరి వెంకట ఆంజనేయులు, లింగ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కార్డెన్ సెర్చ్‌లో పత్రాలు లేని 45 వాహనాలు గుర్తింపు

**పెదకూరపాడు మార్చి 30 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో పోలీసులు భారీ కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సత్తనపల్లి డివిజన్ పరిధిలోని పోలీసు బలగాలు గ్రామంలోని ప్రతి నివాసాన్ని జల్లెడ పట్టాయి. మారణాయుధాలు, సరైన పత్రాలు లేని వాహనాల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించారు. నేరాల నియంత్రణలో భాగంగా ప్రతి మండలంలో ఒక



గ్రామాన్ని ఎంచుకుని ఈ తనిఖీలు చేపడుతున్నామని డి.ఎస్.పి హనుమంతరావు వెల్లడించారు. నాలుగైదు మాసాల్లో పంచాయతీ ఎలక్షన్లో జరుగునున్న నేపథ్యంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు గ్రామాల్లో పర్యటించి పర్యవేక్షించి ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించి కార్డెన్ సర్చ్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ ఎస్ ఐ గిరిబాబు డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## తిరుపతి తెదేపా కార్యాలయంలో జరుగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమాన్ని వీక్షించిన చదలవాడ

**నరసరావుపేట,మార్చి 30 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు గారు తిరుపతిలో నిర్వహిస్తున్న పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమాన్ని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తన నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ సమాజంలోని నిరుపేద కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పి 4 విధానం ఒక విప్లవాత్మక అడుగు అని కొనియాడారు. ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యం మరియు ప్రజల సహకారంతో పేదరికాన్ని పారద్రోలడమే



ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రూపొందిన ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఉపాధి అవకాశాలు మెరుగుపడి, వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.నరసరావుపేట నియోజకవర్గంలో కూడా ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పి 4 స్ఫూర్తితో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ముఖ్యమంత్రి గారి ప్రసంగాన్ని అత్యంత ఆసక్తిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గమనించారు.

## రైతు సంఘం నియోజకవర్గ మహాసభ

**కారంపూడి, మార్చి 30, ప్రభాతవార్త:** ఏపీ రైతు సంఘం మాచర్ల నియోజకవర్గం మహాసభ స్థానిక ఆదినారాయణ కాలనీలో సీపీఐ మండల కార్యదర్శి సైదా అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథులుగా సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి, ఏపీ రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, మాచర్ల నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పరిశ్రమల కోసం భూములు తీసుకుని ఇంత వరకు



పరిశ్రమలు స్థాపించలేదన్నారు. ప్రజా సమస్యలపై సీపీఐ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి, ఏపీ మహిళా సమైక్య నాయకురాలు, సుభాని, నూనె వెంకటేశ్వర్లు, గాలం శ్రీనివాసరావు, మేకపోతు చిన్న కోటిరెడ్డి, కారంపూడి పట్టణ కార్యదర్శి సూర్య హనుమంతరావు, వీర బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఘనంగా పి4 వార్షికోత్సవం

### -ఆదర్శ మార్గదర్శకులను సత్కరించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు.

**నరసరావుపేట, మార్చి 30, ప్రభాతవార్త :** స్థానిక కలెక్టరేట్ లోని జాషువా కాన్ఫరెన్స్ హాలులో పీ4 మొదటి వార్షికోత్సవ కార్యక్రమాన్ని



సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉత్తమ మార్గదర్శకులుగా నిలిచిన వారిని జిల్లా కలెక్టర్ కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ సమాజానికి సొంత ఊరికోసం ఏదైనా చేయాలి అనుకునే వారి కోసం పీ4 కార్యక్రమం ఒక చక్కని అవకాశం అన్నారు. మార్గదర్శకులుగా స్థానిక సచివాలయంలో నమోదైన వారికి గ్రామంలో బంగారు కుటుంబాల వివరాలు, గ్రామానికి అవసరమైన చర్యల గురించిన వివరాలు తెలుస్తాయన్నారు. ఇది కేవలం ఆర్థిక సహాయానికి సంబంధించిన కార్యక్రమం మాత్రమే కాదని, పేద కుటుంబాల్లోని పిల్లలు అభివృద్ధి కోసం ఎలాంటి ఉన్నత చదువులు చదవాలి, మంచి ఉద్యోగం ఎలా పొందాలి వంటి అంశాలపై గైడెన్స్ ఇవ్వడం వంటి కార్యక్రమాలు కూడా చేయవచ్చన్నారు. ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించవచ్చన్నారు. మార్గదర్శకులుగా నిలిచి సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్న వారికి ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ, సీపీఓ, పట్టణ ప్రముఖులు కపలవాయి విజయ్ కుమార్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించేందుకు కృషి

### -పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు

**నరసరావుపేట క్రైమ్, మార్చి 30, ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట ప్రధాన పోలీస్ కార్యాలయంలో సోమవారంనిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించడానికి చర్యలు



తీసుకుంటామని ఎస్పీ బి.కృష్ణారావు అన్నారు. ఈ వేదిక ద్వారా ఆర్థిక, కుటుంబ, పలు మోసాలకు సంబంధించిన సమస్యలు, మరియు బెదిరింపులు, ఆక్రమణలు తదితర అంశాలకు సంబంధించిన 58 ఫిర్యాదులను ప్రజలు పోలీస్ అధికారులు స్వీకరించారు. ఆయా సమస్యల క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించే నిమిత్తం పోలీస్ అధికారులను ఎస్ పి కృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. అలాగే మహిళలు, వృద్ధులకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో విచారణ వేగవంతం చేసి, చట్ట ప్రకారం వారికి న్యాయం చేయాలని ఎస్పీ కృష్ణారావు సూచించారు. సమస్యలపై అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలకు వాటిని రాసి పెట్టడం లో సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.

## పేదల సొంతింటి కల కూటమితో సాధ్యం శాసనసభ్యుడు యరపతినేని

**పిడుగురాళ్ల, మార్చి 30, (ప్రభాతవార్త) :** పేదల సొంతింటి కల కూటమి ప్రభుత్వంతో సాధ్యమైందని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పిడుగురాళ్ల పట్టణంలోని కొండమోడు కోనంకి రోడ్డు వద్ద నిర్మించిన టిడ్కో గృహాల పంపిణీలో జిల్లా కలెక్టర్ కృత్తికాశుక్లాతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. పేదలు, మహిళలు సొంత ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కళ్లల్లో ఆనందం చూడాలనే లక్ష్యంతో సొంతింటి కల నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఏపీటిడ్కో, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిర్మించిన రాష్ట్ర వ్యాప్తంగా



పంపిణీకి సిద్ధంగా ఉన్న 2,50,893 గృహాల పంపిణీని సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించారన్నారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. పేదలను అన్ని విధాల ఆదుకుంటూ వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. 2832 గృహాలు మంజూరు కాగా 1296 గృహాలకు లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని బ్రాహ్మణపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల, హాస్పిటల్ బిల్డింగ్ సముదాయాల నిర్మాణాల స్థితిగతులను పరిశీలించారు. త్వరితగతిన హాస్పిటల్ నిర్మాణ పనులను పూర్తి చేసి త్వరలోనే హాస్పిటల్లో వైద్య సేవలను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ, టిడ్కో డీఈ బాలాజీనాయక్, గురజాల నియోజకవర్గ పరిశీలకుడు కల్లం రాజశేఖరరెడ్డి, పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కోసం కలెక్టరేట్ వద్ద రైతుల ఆందోళన

**నరసరావుపేట, మార్చి 30 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో మొక్కజొన్న, దాళ్వా వరి సాగు చేసిన రైతులు సాగు నీటి ఆవేదన చెందుతున్నారు. రబీ సీజన్లో ఆశలతో పంటలు వేసుకున్న సన్నకారు, చిన్నకారు రైతులు ఇప్పుడు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. లక్షలాది ఎకరాల్లో వరి, మొక్కజొన్న వంటి పంటలు సాగుచేసిన రైతులు, పంట దిగుబడి దశకు చేరుకున్న ఈ కీలక సమయంలో సాగునీరు నిలిపివేయడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ మేరకు అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో రైతులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్కు వినతిపత్రం అందజేసి తమ సమస్యలను వివరించారు. ఏపి రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి అప్పు తెచ్చుకుని పెట్టుబడులు పెట్టిన రైతులు, ఇప్పుడు పంటకు నీరు లేక దిగుబడి తగ్గిపోతుందని ఆందోళనలో ఉన్నారన్నారు.పంట గింజ పోసుకునే సమయంలో నీరు ఆపేస్తే రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.ఇప్పటికే వ్యవసాయం లాభసాటిగా లేక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో సాగునీరు నిలిపివేస్తే మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టుగా పరిస్థితి మారిందని విమర్శించారు. ఒకవైపు ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నామని ప్రత్యేక బడ్జెట్ కేటాయించామని చెబుతున్న ప్రభుత్వం సాగునీరు అందించలేక పోవడం దుర్మార్గమన్నారు.కాలువలను ఆధునీకరించి, తగిన సిబ్బందిని నియమించాలని తద్వారా కాల్వ చివరి భూముల వరకూ నీరు చేరే అవకాశం ఉంటుందని సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఏప్రిల్ చివరి వరకు సాగు నీరు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన మరింత తీవ్రతరం చేయాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. ఇక్కుర్రు, అల్లూరివారిపాలెం, లింగంగుంట్ల గ్రామాలకు చెందిన రైతులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట అసిస్ట్ సంస్థకు మరో గౌరవం

### - ఎమ్మెల్యే 'ప్రత్తిపాటి' చేతుల మీదుగా 'పి4' ప్రథమ పురస్కారం

చిలకలూరిపేట, మార్చి 30, ప్రభాతవార్త: సామాజిక సేవా రంగంలో తనదైన ముద్ర వేస్తూ దూసుకుపోతున్న చిలకలూరిపేట అసిస్ట్ సంస్థ ఖాతాలో మరో ప్రతిష్టాత్మక అవార్డు చేరింది. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో 'పి 4' మొదటి బహుమతిని అసిస్ట్ సంస్థ కైవసం చేసుకుంది. స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ జాస్తి కృష్ణ హరీష్ ఈ అవార్డును అందుకున్నారు. వివిధ రంగాల్లో సంస్థ అందిస్తున్న విశేష సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు.సేవా గుణానికి నిదర్శనం ఇటీవలే జిల్లా స్థాయిలో మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, అవార్డులు అందుకున్న అసిస్ట్ సంస్థ, ఇప్పుడు నియోజకవర్గ స్థాయిలోనూ ప్రథమ స్థానంలో నిలవడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, అసిస్ట్ సంస్థ చేస్తున్న సామాజిక కార్యక్రమాలు ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు, అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడంలో సంస్థ ముందుంటోందని ఆయన ప్రశంసించారు.మరింత ఉత్సాహంతో ముందుకెళ్తాం: హరీష్ అవార్డు



అందుకున్న అనంతరం అసోసియేట్ డైరెక్టర్ జాస్తి హరీష్ మాట్లాడుతూ.. ఈ గుర్తింపు సంస్థ బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములవుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రతిఒక్కరికీ గౌరవ ప్రదమైన జీవితం కల్పించటమే 'కూటమి' పాలన లక్ష్యం

### -'పి4' పథకం తొలి వార్షికోత్సవ వేడుకలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదికలో సోమవారం 'పి-4' మొదటి సంవత్సర వార్షికోత్సవ వేడుకలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో కన్నా మాట్లాడుతూ, సమాజంలో ఆర్థిక అసమానతలను తగ్గించి, ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన జీవితం కల్పించటమే కూటమి ప్రభుత్వ



ఉద్దేశ్యమన్నారు. 2047 నాటికి పేదరికం లేని సమాజాన్ని నిర్మించడం కోసం పి4 కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించటం జరిగిందన్నారు. పేదరిక నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం పెంచి, వారిని అభివృద్ధి భాగస్వాములుగా మార్చడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దేశంలో సంపద సృష్టి జరుగుతున్నా... పేదల జీవన ప్రమాణాలు మారడం లేదన్నారు. అందుకే పి4 పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.ఆర్థికంగా బలమైన కుటుంబాలు (మార్గదర్శక కుటుంబాలు), ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలను (బంగారు కుటుంబాలు) దత్తత తీసుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని ఎమ్మెల్యే చెప్పారు. బంగారు కుటుంబాలకు ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి అన్ని రంగాల్లో మద్దతు అందిస్తామన్నారు.ఈ భాగస్వామ్యం ద్వారా పేద కుటుంబాలను స్థిరమైన అభివృద్ధి మార్గంలోకి తీసుకురావడం తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా పెద్ద సంఖ్యలో ప్రజలు పేదరికంలోనే జీవిస్తున్నారని,ఆహారం, వైద్యం, విద్య, నివాసం వంటి కనీస అవసరాలు కూడా చాలామందికి అందుబాటులో లేవన్నారు. పేదరికం వల్ల సమాజంలో అసమానతలు పెరుగుతున్నాయని, దీనికి సమగ్ర పరిష్కారం అవసరమని తెలిపారు. పి4 కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 'జీరో పావర్టీ పి4' అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తోందన్నారు..రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ఛైర్మన్గా, ఉప ముఖ్యమంత్రి వైస్ ఛైర్మన్ పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేసి అమలు పర్యవేక్షిస్తామన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు.రాష్ట్రంలో ప్రస్తుతం 19.12 లక్షల కుటుంబాలు పేదరిక రేఖ కంటే దిగువన ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. మొదటి దశలోనే లక్షల కుటుంబాలను గుర్తించి, వారికి సహాయం అందించే చర్యలు ప్రారంభించామని, ఇప్పటికే 9,37,913 బంగారు కుటుంబాలను గుర్తించి సహాయం అందించేందుకు చర్యలు ప్రారంభించటం జరిగిందన్నారు. దశల వారీగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని, ప్రతి పేద కుటుంబాన్ని ఆర్థికంగా బలపరచి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ, 2047 నాటికి పేదరికం లేని సమాజాన్ని నిర్మించడం మా దీర్ఘకాల లక్ష్యమన్నారు. వివిధ హోదాల్లోని ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, పట్టణ, మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదరికం లేని రాష్ట్రాన్ని నిర్మించాలన్న సిఎం చంద్రబాబు ఆలోచనలో 'పీ4' తొలిఅడుగు : ప్రత్తిపాట

### -వెనుకబడిన వర్గాలకు ఆర్థిక, సామాజిక చేయూత అందించాలన్నదే పీ4 పథకం ఉద్దేశ్యం

### -బంగారు కుటుంబాలకు అండగా నిలిచిన మార్గదర్శకులకు ఘనసత్కారం

**చిలకలూరిపేట, మార్చి 30, ప్రభాతవార్త:** ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన పేద, మధ్య తరగతి వర్గాలను గుర్తించి, వారికి చేయూత నివ్వాలన్నదే పీ4 లక్ష్యమని, పేదరికం లేని రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్నదే సిఎం చంద్రబాబు ప్రధాన ఆలోచన అని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. అందులో పీ4 తొలి అడుగని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఆలోచన అయిన పీ4 పథకం ప్రారంభించి ఏడాది పూర్తి అయిన సందర్భాన్ని (తొలి వార్షికోత్సవం) పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ టౌన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడారు. పీ4 పథకం కింద ఎంపికైన బంగారు కుటుంబ లబ్ధిదారులు, మార్గదర్శులతో ప్రత్యేకంగా ప్రత్తిపాటి మాట్లాడారు. అనంతరం మార్గదర్శులకు ప్రభుత్వ ప్రశంసా పత్రాలు అందించి, వారిని సన్మానించారు. పారిశ్రామికవేత్తలు, ధనవంతులు మోదీ, చంద్రబాబు లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలి పేదల జీవితాల్లో వెలుగులు, సంతోషాలు నింపాలనే ఆలోచనపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని, ముఖ్యంగా పారిశ్రామికవేత్తలు, ధనవంతులు ప్రధాని మోడీ లక్ష్యమైన వికసిత్ భారత్, ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ 2047లో భాగస్వాములు కావాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ప్రకృతి విపత్తులు, అనుకోని విపత్కర పరిస్థితుల్లో పేదలకు అండగా నిలిచే పలు సంస్థలు, వ్యక్తులు చిలకలూరిపేటలో ఉండటం నిజంగా నియోజకవర్గానికే గర్వకారణమని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త



నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షుడు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, సన్మాన గ్రహీతలు నియోజకవర్గ ప్రత్యేక అధికారి కే.మాధవి, సిబిఐపీయు మహమ్మద్ అలీ, నాగండ్ల రాంబాబు, జాష్టి కృష్ణమోహన్, దుమాల జ్యోతి, తోట శ్రీరాములు, మల్లవరపు బాలకిషోర్ రాజు, వజ్జ సింగయ్య, షేక్ ఖాజా హుస్సేన్, షేక్ సుభాని, జానీ బాషా, ఎంపీడీవోలు, టీడీపీ నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు బిల్లులు ఇవ్వకుండానే నోటీసులు

**విజయపురిసౌత్, మార్చి 30 ప్రభాతవార్త:** ప్రభుత్వం బిగించిన విద్యుత్తు మీటర్లను తొలగించి వాటి స్థానంలో వేరే విద్యుత్తు మీటర్లను అమర్చుకోవాలని సిబ్బంది చెప్పడం, హడావుడిగా పబ్లిక్ నోటీసులు ఇంటింటికీ ఇవ్వడంలో మర్మమేమిటని స్థానికులు చర్చించుకుంటున్నారు. విజయపురిసౌత్లో జరుగుతున్న తంతు ఇది. ప్రభుత్వం జారీ చేసిన జీఓ61 ప్రకారం కాలనీలోని బి2, సి, డి, ఇ, ఇ1, ఎండి/ హెచ్సీ/ పీసీ టైప్ ప్రభుత్వ గృహాల్లో నివసిస్తున్న వారికి నిర్ణయించిన ధరకు అప్పగించారు. ప్రభుత్వం గతంలో మీటర్లను ఏర్పాటు చేసి విద్యుత్తు బిల్లు ఇచ్చేవారు. అనంతరం కార్యాలయంలో బిల్లు చెల్లించేవారు. రాను రాను విద్యుత్తు సిబ్బంది బిల్లులకు ఎవరూ రాకపోవడంతో బిల్లులు ఎవరూ చెల్లించలేదు. విద్యుత్తు అధికారులు కొత్త మీటర్లు తెచ్చుకుంటే బిగిస్తామని పేర్కొన్నారు. ఉన్నవాటిని తీసేసి కొత్తవి బిగించడంలో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ప్రభుత్వానికి కరెంటు బిల్లులు చెల్లించకుండా జలవనరుల శాఖ విద్యుత్తుని అక్రమంగా వినియోగిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆర్థికభారం ఏర్పడుతోంది. ఈ కారణంగా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు నోటీసులు ఇచ్చారు. విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. సిబ్బంది బిల్లులు ఇవ్వకుండా, బిల్లులు ఎలా చెల్లించాలని స్థానికులు పేర్కొంటున్నారు. కాలనీలో చాలా మంది సొంతంగా ఇళ్లు కట్టుకున్నారని వారికి నోటీసులు ఇవ్వకుండా మాలాంటి వాళ్లకు నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ఏపీఆర్జేసీ ప్రవేశ దరఖాస్తు గడువు పొడిగింపు

**విజయపురిసౌత్, మార్చి 30 ప్రభాతవార్త:** స్థానిక ఏపీఆర్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీఆర్జేసీ సెట్-2026 ప్రవేశ పరీక్ష గడువు ఏప్రిల్ 7 వరకు పొంగించినట్లు ప్రిన్సిపల్ సరోజిని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూప్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మెరుగైన చదువు కోసం ప్రత్యేక శిక్షణ, ఉచిత నివాసం, ఉచిత భోజనం, క్రీడల ప్రోత్సాహం ఉంటుందన్నారు. విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



## పి4 ప్రశంసా పత్రం అందుకున్న నాగండ్ల

**యడ్లపాడు, మార్చి 30, ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా పి4 మార్గదర్శకులుగా నలుగురు ఎంపిక కావడం జరిగింది. ఈ నలుగురిలో చిలకలూరిపేట నియోజకవర్గం యడ్లపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నాగండ్ల రాంబాబు ఈ ప్రతిష్టాత్మక ఎంపికలో చోటు



దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఈ రోజు పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతిక శుక్లా చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు ఈ గుర్తింపు రావడానికి ప్రధాన కారణం మా నాయకులు మాజీ మంత్రి వర్యులు, శాసన సభ్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు, ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా పుల్లారావు మరియు వారి తనయులు శరత్ చేస్తున్న సేవలు మాకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని, వారిని ఆదర్శంగా తీసుకుని మేము కూడా సమాజ సేవలో భాగస్వాములు కావాలని కృషి చేస్తున్నాము" అని తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు మరియు మా ప్రియతమ నాయకులు ప్రత్తిపాటి పుల్లారావు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## 5 కోట్ల పన్ను వసూళ్లు : కమిషనర్ వేణుబాబు

**మాచర్ల, మార్చి 30 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.9 కోట్ల 41 లక్షలకుగాను, రూ. 5 కోట్ల 35 లక్షలు పన్ను వసూలయినట్లు మున్సిపల్ కమిషనర్ వేణుబాబు అన్నారు. ప్రభుత్వం ఏకమొత్తంగా బకాయిలు చెల్లించే వారికి 50 శాతం రాయితీ కల్పించినట్లు పేర్కొన్నారు. బకాయిదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. 31వ తేదీ వరకు గడువు ఉందని రాత్రి 11 గంటల వరకు క్యాష్ కౌంటర్లు తెరచి ఉంటాయన్నారు.



## పిన్నెల్లిని కలిసిన మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**మాచర్ల, మార్చి 30 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై కూటమి ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులో అరెస్టు అయి బెయిల్పై విడుదలైన సందర్భంగా పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సోమవారం పిన్నెల్లి గృహంలో కలిశారు. కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

**మాచర్ల, మార్చి 30 ప్రభాతవార్త:** ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఏప్రిల్ 1వ తేదీన పంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తెలిపారు. 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచే సంబంధిత సిబ్బంది సమర్థవంతంగా లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేస్తారు. స్వర్ణ వార్డుల పరిధిలోని క్లస్టర్స్ ద్వారా 101 మంది స్వర్ణవార్డు సెక్రటరీలతో 6,294 మంది లబ్ధిదారులకు 2,81,13,500 రూపాయలు పంపిణీ



## పేదలకు సేవ చేయటం అభినందనీయం : ఎంఆర్కే మూర్తి

చెరుకుపల్లి, మార్చి 30, ప్రభాతవార్త : వృద్ధాప్యంలో ఉన్న వారికి మన వంతుగా సహాయ సహకారాలు అందించడం సమాజానికి స్ఫూర్తిదాయకమని టిడిపి సీనియర్ నాయకుడు ఎంఆర్కే మూర్తి అన్నారు. సోమవారం నగరం మండలం అలపర్రు గ్రామంలోని వృద్ధాశ్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజయ భాస్కర్ జన్మదినం సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎం ఆర్ కే మూర్తి మాట్లాడుతూ నేటి మారుతున్న సమాజంలో వృద్ధులకు చేయూతనివ్వడంలో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. విజయ భాస్కర్ వృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలు, మందులు పంపిణీ కార్యక్రమంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఆళ్ల వెంకటేశ్వరరావు, విష్ణు మొలకల రామకృష్ణ పరమహంస, అలపర్తి ఆంజనేయులు, ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య, ఆళ్ల మాధవి, సాయి, ఆశ్రమ నిర్వాహకులు పలువురు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## హిందూ ధర్మరక్షణకు పాటుపడాలి



భట్టి ప్రోలు(రేపల్లె), మార్చి 30, ప్రభాతవార్త:సమాజంలో హిందూ ధర్మరక్షణకు పాటుపడాలని జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ పౌర్ణమి సందర్భంగా సామూహిక హారతులు నిర్వహిస్తామన్నారు. ఏప్రిల్ 1-5 తేదీలలో మండల సమావేశాలు,11వ తేదీ సత్సంగం,13,25 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన నిర్వహించాలన్నారు.జిల్లా మహిళా కన్వీనర్ బి.విజయలక్ష్మి మాట్లాడుతూ 10వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రామ ధార్మిక సమావేశాలు నిర్వహించాలని చెప్పారు.దేవాలయాలలో భజనలు,బాల వికాస్ శిక్షణ తరగతులు,వార్షికోత్సవాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు,బి.వెంకటేశ్వర్లు, జె.హేమశంకరరావు ,చింతల మురళీకృష్ణ,డి.వెంకట్రావు ,టి.రాజేష్ ,ఎం.సూరిబాబు,వై.అంకమ్మరావు,వై.శ్రీనివాసరావు,చిట్టా రాముడు తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పి4 అడుగులు.!

**-సంపన్న ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి సీఎం సంకల్పం -బాపట్ల జిల్లాలో ఘనంగా పి4 విధానం ఏడాది ముగింపు వేడుకలు**

**-జిల్లాలో 43 వేల కుటుంబాలకు అండగా నిలిచిన 4,433 మంది మార్గదర్శులు**

**బాపట్ల,మార్చి30,ప్రభాతవార్త:** సమాజంలో అసమానతలు తొలగించి, పేదరిక రహిత ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 విధానం బాపట్ల జిల్లాలో విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. సోమవారం స్థానిక వికన్వెన్షన్ హాలులో నిర్వహించిన ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, బాపట్ల శాసనసభ్యులు



వేగేశన నరేంద్ర వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన మార్గదర్శులను కలెక్టర్, ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. విశిష్ట మార్గదర్శిగా ఎంపికైన విక్రమ నారాయణ తరపున ఆయన తండ్రి వెంకట్రావు అవార్డు అందుకున్నారు. అలాగే అమృతరాజు, సయ్యద్ నిజాం, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డిలకు పురస్కారాలు అందజేశారు.

**కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ..** ఆర్థికంగా స్థితిమంతులైన వారు నిరుపేదలను దత్తత తీసుకుని ఆదుకోవాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినూత్న ఆలోచనే "పి4 అని కొనియాడారు. కేవలం ఒక్కసారి సాయం చేసి వదిలేయడం కాకుండా, ఆ కుటుంబం ఆర్థికంగా స్థిరపడే వరకు అండగా ఉండటమే ఈ పథకం విశిష్టత అని తెలిపారు. బాపట్ల జిల్లాలో ఖిసేవా సేతుఖి ద్వారా విరాళాలు వెల్లువెత్తుతున్నాయని, ఇప్పటికే హాస్టళ్ల కోసం రూ.35 లక్షలు, వైద్య పరికరాల కోసం రూ.1.73 కోట్లు, యాజిలి స్మశానవాటిక అభివృద్ధికి రూ.కోటి విరాళంగా వచ్చాయని వెల్లడించారు.

**2047 నాటికి పేదరికం ఉండకూడదు: ఎమ్మెల్యే నరేంద్రవర్మ**

బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ.. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే స్ఫూర్తితో మార్గదర్శులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో పేదరికం అనే మాటే వినిపించకూడదన్నది సీఎం లక్ష్యమని చెప్పారు. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.412 కోట్లు కేటాయించారని, అమరావతి, పోలవరం పూర్తితో రాష్ట్ర రూపురేఖలు మారబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా: 57,150 బంగారు కుటుంబాలను గుర్తించగా, 43 వేల కుటుంబాలను 4,433 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు.బాపట్ల నియోజకవర్గంలో: 12,923 కుటుంబాలను గుర్తించగా, 8,682 కుటుంబాలకు 820 మంది మార్గదర్శులు అండగా నిలుస్తున్నారు.ఈ కార్యక్రమంలో సీఎం ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. డిఆర్డిఏ పీడీ సింగయ్య, సీపీఓ షాలెము రాజు, ఆర్డీఓ పి.గ్లోరియా తదితర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం : ఆర్డీవో శ్రీదేవి

**రేపల్లె, మార్చి 30, ప్రభాతవార్త:** ప్రజల నుంచి సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి చెప్పారు.సోమవారం రేపల్లె రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది.విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద నుండి దిగువకు ప్రవహిస్తున్న కృష్ణా నది నీరు తుమ్మల గ్రామం మీదుగా ప్రవహించి తాళ్ళతిప్ప వద్ద సముద్రంలో వృధాగా కలుస్తున్నందున నీటి వృధాను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని రేపల్లెకు చెందిన పిన్ని సాంబశివరావు అర్జీ అందజేశారు.తమను అన్యాయంగా డ్వాక్రా గ్రూపు నుండి తొలగించిన వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని రేపల్లెకు చెందిన కొలుసు నాగమ్మ,కొలుసు విజయ వెంకటలక్ష్మి ఫిర్యాదు చేశారు.తమ స్థలానికి సర్వే చేయించి ఆక్రమణను తొలగించాలని రేపల్లెకు చెందిన దామర్ల శ్రీనివాసరావు అర్జీ అందజేశారు.అక్రమ రిజిస్ట్రేషన్ జరిగిన వ్యవహారంపై చర్య తీసుకోవాలని రేపల్లెకు చెందిన ఆలపాటి రమేష్‌బాబు అర్జీ అందజేశారు.నగరం మండలంలోని సజ్జావారిపాలెం రికార్డును ఇప్పించాలని రేపల్లెకు చెందిన మలినేని వినయ్‌సాయి అర్జీ సమర్పించారు.తమ ఇంటి దగ్గర నుంచి రహదారి మార్గాన్ని చూపించాలని భట్టి ప్రోలు మండలంలోని వెల్లటూరుకు చెందిన మైల జయలక్ష్మిణరావు అర్జీ అందజేశారు.తమ పేరున ఇంటి పన్ను మార్పించాలని వెల్లటూరుకు చెందిన ఎస్.వెంకట సుబ్బారావు అర్జీ అందజేశారు.వీఆర్వోల సమాచారం ఇప్పించాలని ఓలేరుకు చెందిన చెరుకూరి



లక్ష్మణరావు అర్జీ అందజేశారు.ఇంటి నివేశన స్థలాన్ని కొలిచి హద్దులు చూపాలని పల్లెకోనకు చెందిన మల్లోలు శ్రీనివాసరావు అర్జీ అందజేశారు.తమ భూమి ఆక్రమణలకు గురైనందున ఆక్రమణలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని నిజాంపట్నం మండలంలోని ప్రఙం గ్రామానికి చెందిన లంకోజు వెంకటేశ్వరరావు అర్జీ సమర్పించారు.తమ స్థలం వద్ద ఆక్రమణలను తొలగించాలని భట్టి ప్రోలుకు చెందిన పోతాబత్తుని కోటేశ్వరమ్మ అర్జీ అందజేశారు.పంట భూమిని సర్వే చేయించి సర్వే సర్టిఫికెట్ మంజూరు చేయాలని ఓలేరు గ్రామానికి చెందిన రవ్వవరపు చిన్న వెంకట నరసయ్య అర్జీ అందజేశారు.ప్రజా సమస్యల వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు అందినందున పరిశీలించి న్యాయం చేస్తామని ఆర్డీవో బి.శ్రీదేవి స్పష్టం చేశారు.

## వెదుళ్ళపల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ ఎమ్మెల్యే వేగేశన

**-నాసిరకం కోడిగుడ్లపై నరేంద్ర వర్మ ఆగ్రహం**
**-పిల్లల ఆరోగ్యంతో ఆటలాడితే ఉపేక్షించం**
**-ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే**

**బాపట్ల,మార్చి30, ప్రభాతవార్త:** విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాల విషయంలో





ఎటువంటి రాజీ పడే ప్రసక్తే లేదని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు స్పష్టం చేశారు. సోమవారం బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సౌకర్యాలను, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

తనిఖీలో భాగంగా ఎమ్మెల్యే నేరుగా తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. బోధన ఎలా సాగుతోంది? ఉపాధ్యాయులు సరిగ్గా వస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చుని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో వడ్డించిన కోడిగుడ్లు పాడైపోయి ఉండటాన్ని గమనించిన ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "చిన్నారులకు పెట్టే ఆహారం ఇలాగేనా ఉండేది? వారి ఆరోగ్యంతో ఆటలాడుతారా?" అంటూ నిర్వాహకులపై మండిపడ్డారు. తక్షణమే ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి, నాసిరకం ఆహారం సరఫరా చేస్తున్న బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణ, మరుగుదొడ్ల నిర్వహణను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై సిబ్బందిని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఉండాలని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం మన బాధ్యతని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## మత్స్యకార గ్రామాలను అభివృద్ధి చేయాలి

**రేపల్లె, మార్చి 30, ప్రభాతవార్త:**

బాపట్ల జిల్లాలో మత్స్యకార గ్రామాలను అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ మత్స్యకార్మిక సంఘం(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలాటి శ్రీను



డిమాండ్ చేశారు.సోమవారం రేపల్లె మండలంలోని పెనుమూడి, పిరాట్లంక,మోళ్ళగుంట, లంకెవానిదిబ్బ, గంగడిపాలెం గ్రామాలలో పర్యటించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర తీరప్రాంత మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని చెప్పారు.అర్హులైన వారికి వేట నిషేధభృతి చెల్లింపుకు నోచుకోవడంలేదని ఆయన చెప్పారు.వాడరేవు ఫిషింగ్ హార్బర్‌ను వెంటనే నిర్మించాలన్నారు.ఈపూరుపాలెంలో ఎల్ ఆకారంలో ఉన్న ముఖద్వారాన్ని పునరుద్ధరించాలని,మత్స్యకారుల బకాయిలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా మత్స్యకార యువతకు ఉద్యోగవకాశాలు కల్పించాలని శ్రీను కోరారు.మత్స్యకార కార్మికుల యాత్రలో మత్స్యకార్మిక సంఘం,చేతి వృత్తిదారుల సంఘం,సిఐటియు నాయకులు ఎన్.బాబూరావు, ఎం.కొండయ్య,ఏసుబాబు బాబ్జి,ఆర్య,ప్రతాప్, సిహెచ్. మణిలాల్, కె.శరత్‌బాబు,టి.కృష్ణమోహన్, బి.ఆగస్టీన్ ,సుబ్బారావు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి

**భట్టిప్రోలు(రేపల్లె), మార్చి 30, ప్రభాతవార్త:** ఓటరు జాబితాలో సమగ్రత,కచ్చితత్వాన్ని నిర్ధారించేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైకాపా వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు అన్నారు.సోమవారం భట్టిప్రోలు మండలంలోని పెసర్లంకలో పర్యటించిన అశోక్‌బాబు మాట్లాడుతూ ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా



పరిశీలించుకోవాలన్నారు.ఓటర్ల జాబితాలో మార్పులు,చేర్పులు చేసుకోవాలని తెలిపారు.ప్రతి బూత్‌లో మృతి చెందిన వ్యక్తుల పేర్లను తొలగించే బాధ్యతను బూత్ ఏజంట్లు తీసుకోవాలని చెప్పారు.ఒక వ్యక్తికి వేర్వేరు ప్రాంతాలలో రెండు ఓట్లు కలిగి ఉంటారని అలాంటి వారి ఓట్లను తొలగించాల్సి ఉంటుందన్నారు.18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు పొందేలా చూడాలని చెప్పారు.దొంగ ఓట్లను అరికట్టడంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో భట్టి ప్రోలు మండల వైకాపా కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు,పార్టీ నాయకులు జి.రాజు,వై.కౌశిక్,ఎన్.నరేష్,ఎస్.శ్రీనివాసరావు,ఎం.నాగబాబు,వై.కార్తీక్,ఎం.సురేష్,బి.బుజ్జి,ఆర్.అన్నపూర్ణ,ఆర్.మరియమ్మ,పాల్ దినకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు భరోసా.. సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 35 అర్జీలు స్వీకరణ**

**బాపట్ల,మార్చి 30, ప్రభాతవార్త:** పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, చట్టపరిధిలో వారికి న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన 35 మంది అర్జీదారుల నుంచి ఆయన స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి, వారితో



ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.బాధితులు సమర్పించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ.. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు మరియు ఆర్థిక మోసాలకు సంబంధించిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఫిర్యాదుల్లోని వాస్తవాలను విచారించి, నిర్ణీత గడువులోగా బాధితులకు సంతృప్తికరమైన రీతిలో పరిష్కారం చూపాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను జిల్లా కార్యాలయానికి పంపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సి.సి.ఎస్ డిఎస్పీ పి. జగదీష్ నాయక్, ఎస్.సి, ఎస్.టి సెల్ ఇన్స్పెక్టర్ బాలనాగిరెడ్డి, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ లక్ష్మీరాజ్యం మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కేసన సురేంద్రబాబు మరణించడం ఎంతో బాధాకరం

**నగరం, మార్చి 30, ప్రభాతవార్త:** కళాశాల మాజీ ప్రిన్సిపల్ పీజీ డైరెక్టర్ డాక్టర్ కేసన సురేంద్రబాబు అనారోగ్యంతో మరణించడం ఎంతో బాధాకరమని శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి అన్నారు. సోమవారం కళాశాలలో సంస్కరణ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని , ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, విశ్రాంత ప్రిన్సిపల్ కొడాలి సాంబశివరావు, గోపీచంద్ స్వామి, గోలి శ్రీనివాసరావు, పుల్లయ్య రాజారావు, వీరబాబు, గాజుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

**రేపలె,మార్చి 30, ప్రభాతవార్త:** పట్టణంలో చైల్డ్ రక్షా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమవారం అనాథ,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న 28 మంది పిల్లలకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల ఐసిటిసి కౌన్సిలర్ రవీందర్ మాట్లాడుతూ పిల్లల్లో ఆరోగ్య పరిరక్షణకు పౌష్టికాహారం అవసరమన్నారు.ఇటువంటి కార్యక్రమాలను




నిర్వహిస్తున్న చైల్డ్ రక్షా ప్రాజెక్టు నిర్వాహకులను అభినందించారు.ప్రాజెక్టు ఆర్గనైజర్ మధు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గంలో పిల్లలకు పౌష్టికాహారం అందజేస్తున్నట్లు చెప్పారు.రేపల్లె నియోజకవర్గంలో తమ సేవా కార్యక్రమాలు ప్రారంభించామని తెలిపారు.అనాథ,దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న పిల్లలను గుర్తించి దాతల సహాయంతో పౌష్టికాహారాన్ని అందజేస్తామని చెప్పారు.ఎన్నారై వాణి విశ్వనాథ్ సహాయం అందించారని మధు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు,పిల్లల సంరక్షకులు పాల్గొన్నారు.

## మిస్సైన వ్యక్తి ఆచూకీ లభ్యం

**నగరం, మార్చి 30, ప్రభాతవార్త:** నగరం మండలం పూడివాడ గ్రామానికి చెందిన మన్యం సాయి చైతన్య తన పెదనాన్న మన్యం శివన్నారాయణ (55) సోమవారం ఉదయం నుంచి కనబడడం లేదని నగరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన నగరం ఎస్.ఐ బండ్ల భార్గవ్ అతని ఫోటోను సీసీటీవీ 360 యాప్ నందు అప్లోడ్ చేయగా, చీరాలలో వన్ టౌన్ బస్ స్టేషన్ వద్ద ఉన్నట్లు సమాచారం అందిన వెంటనే ఆ వ్యక్తిని సాంకేతిక పరిజ్ఞానంతో 15 నిమిషాల్లోనే బంధువులకు అప్పగించినట్లు ఎస్.ఐ తెలిపారు.

## పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**బాపట్ల,మార్చి30, ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న వ్యర్థాల సమస్యను అరికట్టి, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని బాపట్లవ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి.ప్రసూన రాణి పిలుపునిచ్చారు. సోమవారం కళాశాలలో నిర్వహించి అంతర్జాతీయ వ్యర్థ రహిత దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ జీరో వేస్ట్) కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వ్యర్థాలను తగ్గించడం, రీసైక్లింగ్ ద్వారా వాటిని పునర్వినియోగంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా ఐక్యరాజ్యసమితి మార్చి 30ని ప్రత్యేక దినోత్సవంగా ప్రకటించిందన్నారు.ముఖ్యంగా ప్లాస్టిక్, ఆహారం, పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు నేల, నీరు, వాయువును కలుషితం చేస్తూ జీవకోటికి ముప్పుగా పరిణమించాయని ఆందోళన వ్యక్తం చేశారు.అవసరం లేని వస్తువులను కొనకుండా ఉండటం, వాడిన వస్తువులను తిరిగి ఉపయోగించుకోవడం ద్వారా వ్యర్థాలను గణనీయంగా తగ్గించవచ్చు" అని ఆమె సూచించారు. సహజ వనరులను కాపాడుకోవడం ద్వారానే భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెర్చ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి సి.హెచ్.పార్థసారధి, రాధా మాధవ్, డా.ఎం.శ్రీరేఖ.బోధన, బోధనేతర సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




## వేసవికాలం పంట ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : ఏవో ఫరూక్

**చెరుకుపల్లి ,మార్చి 30, ప్రభాతవార్త :** ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వైఎల్ఎం 146 రకం నువ్వుల విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ కె అచ్యుతరాజు అన్నారు. ఎస్సీ ఉపనిధుల ప్రణాళికలో భాగంగా వేసవి పంటల సాగులు ప్రోత్సహించే కార్యక్రమాన్ని సోమవారం గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ఎండి ఫరూక్ అధ్యక్షత వహించారు. వేసవిలో నీటి వసతి ఉన్న రైతులకు పలు రకాల అపరాలు సాగు నిమిత్తం సబ్సిడీపై విత్తనాలను ప్రభుత్వం అందిస్తుందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో తెలిపారు. ఈ సందర్భంగా పలు రకాల అపరాలు విత్తే విధానం, విత్తన మోతాదు, పాటించవలసిన మెలకువలు, నూనె గింజల దిగుబడి పెంపు మార్గాలు, గ్రామస్థాయిలో స్వయం సమృద్ధి వంటి పలు అంశాల గురించి అధికారులు రైతులకు విశ్లేషణాత్మకంగా వివరించారు. అనంతరం రైతులకు విత్తనాలను అందజేశారు . కార్యక్రమంలో పేరం శంకర్ , పంచాయతీ కార్యదర్శి జానకి రామయ్య, గ్రామస్తులు ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా సామూహిక గృహ ప్రవేశాలు

**పేదల సొంతింటి కల సాకారం : ఎమ్మెల్యే వేగేశన**

**బాపట్ల,మార్చి30, ప్రభాతవార్త:** బాపట్ల పట్టణంలోని 15వ వార్డులో ప్రభుత్వం, హౌసింగ్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా



నిర్మించిన నూతన గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం పండగ వాతావరణంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వార్డులో నూతనంగా నిర్మించిన ఇళ్లను ఎమ్మెల్యే ప్రారంభించి, లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల ఉండాలని, ఆ కలను సాకారం చేయడమే ప్రస్తుత ప్రభుత్వ ధ్యేయమన్నారు.నాణ్యమైన నిర్మాణంతో పాటు, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించిన ఇళ్లను లబ్ధిదారులకు అందించడం సంతోషదాయకమని ఆయన పేర్కొన్నారు. నూతన గృహాల్లో అడుగుపెట్టిన లబ్ధిదారులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

**తరలివచ్చిన నేతలు, అధికారులు**

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు కూటమి నాయకులు భారీగా పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తాసిల్దార్ సలీమా, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు మరియు హౌసింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు. వీరితో పాటు తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పూర్ణచంద్రరావు

**రేపల్లె, మార్చి 30, ప్రభాతవార్త:** పట్టణంలోని న్యాయస్థానాల సముదాయంలో సోమవారం రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి.అధ్యక్ష పదవి కోసం సీనియర్ న్యాయవాదులు మేకా పూర్ణచంద్రరావు,గురివిశెట్టి వెంకట శివయ్య పోటీపడ్డారు.198 ఓట్లకు 176 ఓట్లు పోలయ్యాయి.ఒక ఓటు చెల్లలేదు.ఈ ఎన్నికలలో మేకా పూర్ణచంద్రరావుకు 110 ఓట్లు,వెంకట శివయ్యకు 65 ఓట్లు లభించాయి.రేపల్లె



బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మేకా పూర్ణచంద్రరావు ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది జి.ప్రశాంత్‌కుమార్ వ్యవహరించారు.40 సంవత్సరాల సర్వీసులో రేపల్లె బార్ అసోసియేషన్‌కు 4 సార్లు ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన మేకా పూర్ణచంద్రరావు తొలిసారి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకా పూర్ణచంద్రరావును న్యాయవాదులు పూలమాలలతో సత్కరించారు.తన విజయానికి కారకులైన న్యాయవాదులు,న్యాయవాద గుమాస్తాలకు పూర్ణచంద్రరావు కృతజ్ఞతలు తెలిపారు.

## దళితులను దూషించిన వ్యక్తిని అరెస్ట్ చేసిన తెనాలి రూరల్ పోలీసులు

**తెనాలి టౌన్, మార్చి30,(ప్రభాతవార్త):** రూరల్ మండల గ్రామం కొలకలూరు లో దళిత సామాజిక వర్గానికి చెందిన వారిని మద్యం మత్తులో అసభ్య పదజాలంతో దూషించిన ఖాజీపేట గ్రామానికి చెందిన చల్లా నాగరాజుని తెనాలి డిఎస్పి బి.జనార్ధనరావు,రూరల్ పోలీసుల పర్యవేక్షణలో అరెస్టు చేసి సోమవారం కోర్టులో హాజరుపరిచారు. నిందితుడికి న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించినట్లు సిఐ నాయబ్ రసూల్,ఎస్సై ఆనంద్ తెలిపారు.దీంతో నిందితుడి గుంటూరు జిల్లా జైలుకి తరలించినట్లు వారు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం కాజీపేట గ్రామానికి చెందిన చల్లా నాగరాజు, కొలకలూరు గ్రామానికి చెందిన దంపతులు ద్విచక్ర వాహనంపై కాజీపేట నుండి కొలకలూరు వస్తుండగా అడ్డగించి అమర్యాదకరంగా మాట్లాడి అనవసరంగా గొడవ పెట్టుకున్నాడు. అకారణంగా దుర్భాషలాడటమే కాకుండా కులం పేరుతో తిప్పి ఆయా సామాజిక వర్గాలను బూతులతో మాట్లాడుతూ చేయి చేసుకున్నాడు. అంతేకాకుండా కొలకలూరు గ్రామస్తులను ఉద్దేశించి అసభ్యకరంగా బూతులు తిడుతూ రెచ్చగొట్టే ప్రయత్నం చేయడమే కాకుండా తన మాటలను సోషల్ మీడియాలో అప్లోడ్ చేసి మతాల మధ్య కులాల మధ్య మత విద్వేషాలు కలిగే విధంగా రెచ్చగొట్టే విధంగా వీడియోలు చేయటంపై, ఆయా వర్గాలు ఆగ్రహించి తమ నిరసన తెలుపగా తెనాలి రూరల్ పోలీసులు సదరు నిందితుడు చల్లా నాగరాజును సోమవారం నందివెలుగు సెంటర్ లో అరెస్టు చేశారు.

